RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 290 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 03, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఈశాన్యంలో కమల వికాసం

- మూడు రాష్ట్రాల్లో పాగా వేసేందుకు బిజెపి పావులు
- ఫలితాలను అంచనా వేస్తున్న బిజెపి నేతలు
- త్రిపురలో మాజీ సిఎం మాణిక్ సాహా విజయం

న్యూఢిల్లీ,మార్చి2, (ప్రజామంటలు): త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాల సరళినిబట్టి ఈ మూడు రాష్ట్రాల్లో మిగతా... 2లో





## రాష్ట్రంలో పెట్టుబడుల వరద

- ప్రభుత్వంతో ఫాక్స్ కాన్ సంస్థ ఒప్పందం
- లక్షమందికి ఉద్యోగావకాశాలు
- సిఎం కెసిఆర్‌ను కలిసిన ప్రతినిధి బృందం

హైదరాబాద్,మార్చి2, (ప్రజామంటలు): తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ప్రపంచ స్థాయి కంపెనీలు తమ సంస్థలను రాష్ట్రంలో స్థాపించి, కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. మరో మెగా పెట్టుబడి రాషట్రానికి వచ్చి వచ్చింది. తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లు ఫాక్స్ కాన్ సంస్థ గురువారం ప్రకటించింది. ఈ మేరకు ప్రగతి భవన్‌లో మిగతా... 2లో

## ఫార్మా హబ్ తెలంగాణ

- దేశంలో సక్సెస్‌ఫుల్ స్టార్ట్ అప్ కంపెనీలకు అడ్రస్
- నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భావం
- ఆత్మనిర్భర భారత్‌తో పెద్దగా ప్రయోజనం లేదు
- మంత్రి కెటిఆర్ అభిప్రాయం

హైదరాబాద్,మార్చి2: తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని మంత్రి కెటిఆర్ అన్నారు. దేశంలో సక్సెస్ ఫుల్ స్టార్ట్ అప్ అంటే తెలంగాణ రాష్ట్రం అని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్బీఐ నివేదిక ప్రకారం తెలంగాణ దేశంలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అని చెప్పుకొచ్చారు. కొత్త రాష్ట్రంలో ఎన్నో స్టార్టప్‌లో సక్సెస్ ఫుల్‌గా నడుస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఫార్మా కంపెనీలకు హబ్‌గా మారిందని అన్నారు. కరోనా వ్యాక్సిన్ విషయంలోనూ హైదరాబాద్ భాగస్వామ్యం ప్రపంచానికి తెలిసిందన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ అధికా ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలంగాణలో మౌలిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యం మిగతా... 2లో





## రాష్ట్రానికి ఫాక్స్‌కాన్

- అతిపెద్ద ప్రాటోటైపింగ్ కేంద్రంగా టీ-వర్క్స్
- ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూతో కలిసి ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్, మార్చి2, (ప్రజామంటలు): దేశంలోనే అతిపెద్ద ప్రొటోటైపింగ్ కేంద్రంగా నిర్మించిన టీ-వర్క్స్‌ను ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూతో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. టీ వర్క్స్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, టీ వర్క్స్ సీఈవో సంజయ్, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు పలువురు పాల్గొన్నారు. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో ఒకే చోట సుమారు 18 ఎకరాల్లో టీ-హబ్, టీ-వర్క్స్, ఇమేజ్ టవర్‌ను ఏర్పాటు మిగతా... 2లో



## రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ ధరలపై

# బిఆర్ఎస్ ఆందోళన

### వంటావార్పులతో నిరసనలు..ధర్నాలు

### పలు జిల్లాల్లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ, మున్సిపల్ కార్పొరేషన్ల చైర్మన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. కరీంనగర్ పట్టణం తెలంగాణ చౌక్ లో రోడ్లపైనే కట్టెల పొయ్యిలపై వంట వార్పు నిర్వహించి భోజనాలు చేశారు. పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పెంచిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, మేయర్ నీతూ కిరణ్, జడ్పీ చైర్మన్ విఠల్ రావు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడిచిన 9 సంవత్సరాలుగా ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లో ఉన్నాయని అన్నారు. ధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహబూబాబాద్ పట్టణం నెహ్రూ సెంటర్ లో ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వంటవార్పు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నల్లగొండ జిల్లాలోని త్రిపురారం మండల కేంద్రంలో మిగతా... 2లో

## గ్యాస్ సిలిండర్‌తో ఊరేగింపులు, ధర్నాలు

- గ్యాస్ ధరల పెంపుపై బిఆర్ఎస్ ఫైర్
- రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలతో ఆందోళన
- ఘట్‌కేసర్ ఆందోళనలో పాల్గొన్న మంత్రులు
- బీజేపీ అంటే భారత జనాలను పీడించే పార్టీ అన్న హరీష్ రావు

హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు): గ్యాస్ ధరల పెంపుపై తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు పార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడిక్కడ ఆందోళనలకు దిగారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గ్యాస్ సిలిండర్‌తో ఊరేగింపులు చేపట్టారు. మంత్రి సబితా ఇంద్రా రెడ్డి వినూత్నంగా కట్టెల మోపుతో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంచడాన్ని నిరసిస్తూ ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ పెద్దఎత్తున ధర్నా మిగతా... 2లో

## తెలంగాణలో పరిస్థితులు దారుణం

- రాష్ట్రపతి పాలన కోసం ఉమ్మడి పోరాటం చేద్దాం
- అఖిలపక్షంగా ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిని కలుద్దాం
- విపక్ష పార్టీలకు లేఖలు రాసిన వైఎస్ షర్మిల

హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు): తెలంగాణ సమాజం దారుణ పరిస్థితులను ఎదుర్కుంటోందని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కోసం ఉమ్మడి పోరాటం చేద్దామంటూ ప్రతిపక్షాలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. అధికారపక్ష దాష్టీకాలకు ముగింపు చెప్పాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. ఈ మేరకు విపక్షపార్టీల నేతలకు లేఖలు రాశారు. అఖిలపక్షంగా ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిని కలుద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అప్రకటిత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రశ్నించే ప్రతిపక్షాలపై కేసులు, అరెస్టులు, రాళ్ల దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం విపక్షాలు ఒక్కటై ముందుకు అడుగు వేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తెలంగాణలోని కేసీఆర్ సర్కారు పాలనలోని వైఫల్యాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అంతకంతకూ దిగజార్చుతోందని విమర్శించారు. తెలంగాణలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతిపక్షాల పోరు కేక నియంత కేసీఆర్ పాలనకు మిగతా... 2లో



### ఎన్నికల కమిషనర్ల నియామకానికి


## త్రిసభ్య కమిటీ

- కొలీజియం తరహా ఎన్నికల కమిషనర్ల నియామకం
- ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, సీజేఐ సభ్యులుగా కమిటీ
- కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్రపతి ఆమోదం
- ఈ మేరకు పార్లమెంట్ చట్టం చేయాలన్న ధర్మాసనం
- అప్పటి వరకు కమిటీ ద్వారానే ఎన్నికల కమిషనర్ల నియామకం
- సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,మార్చి2, (ప్రజామంటలు): ఎన్నికల కమిషనర్ల నియామకంపై సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు వెలువరించింది. ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, సీజేఐ సభ్యులుగా ఉన్న కమిటీ సిఫారసుల మేరకు భారత రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమిస్తారని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. ప్రతిపక్ష నేత లేకపోతే లోక్‌సభలో విపక్ష మెజార్టీ పార్టీ ఎంపీని కమిటీలో మిగతా... 2లో




## ప్రజానాడి




### రేషన్ కార్డులను

## తొలగించేది లేదు

- పిడిఎస్ కింద జొన్నలు,రాగుల సరఫరా
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కారుమూరి భేటీ

న్యూఢిల్లీ,మార్చి2(ప్రజామంటలు): వచ్చే రెండు నెలల్లో జొన్నలు, రాగులు కూడా పీడీఎస్ కింద ప్రజలకు సరఫరా చేస్తామని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. పీడీఎస్ బియ్యం రీ సైక్లింగ్ జరగకుండా దాడులు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డులను తొలగించమని స్పష్టం చేశారు. పార్టీలు, కులాలు చూడకుండా పథకాలు ఇస్తున్నామని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తో ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. అనంతరం ఏపీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో పీడీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ వ్యవస్థను కేంద్రం ప్రశంసించిందని తెలిపారు. జియో టాగ్



సిస్టం ద్వారా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చేశామన్నారు. స్మార్ట్ పీడీఎస్ విధానం అమలు చేస్తున్నామని... రైస్ మిల్లులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బియ్యం రీ సైకిల్ కాకుండా చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు డబ్బులు మూడు రోజులలో రైతుల మిగతా... 2లో

## గవర్నర్‌పై సుప్రీంలో ప్రభుత్వం రిట్ పిటిషన్

- పెండింగ్‌లో 10 కీలక బిల్లులు
- ఆమోదించని గవర్నర్ తమిళిసై
- నేడు విచారించనున్న అత్యున్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ,మార్చి2(ప్రజామంటలు): రాష్ట్ర గవర్నర్ తమిళిసై వ్యవహారంపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 10 బిల్లులను గవర్నర్ తమిళిసై ఆమోదించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో ప్రతివాదిగా తమిళిసై సౌందర్ రాజన్ పేరును చేర్చారు. బిల్లులను గవర్నర్ ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్



శుక్రవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. సెప్టెంబర్ నుంచి 7 బిల్లులు, గత నెల నుంచి 3 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు గవర్నర్ తమిళిసైపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం రిట్ మిగతా... 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ ధరలపై బీఆర్ఎస్ ఆందోళన

**మొదటి పేజీ తరువాయి..**
ఖాళీ గ్యాస్ సిలిండర్లతో బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, మహిళలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంచడాన్ని నిరసిస్తూ కేంద్రమైన సంగారెడ్డిలో బీఆర్ఎస్ నాయకుల నిరసన తెలిపారు. టీఎస్ ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, పట్నం మాణిక్యం తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రేషన్ కార్డులను తొలగించేది లేదు

**మొదటి పేజీ తరువాయి..**
ఖాతాలలో వేస్తున్నట్లు చెప్పారు. 1702 కోట్ల రూపాయల పాత బకాయిలు చెల్లింపునకు కేంద్రం అంగీకారం తెలిపిందని మంత్రి వెల్లడించారు. కేరళ కోసం జయ బొండం బాయిల్డ్ రైస్‌కు కేంద్రం 5 లక్షల మెట్రిక్ టన్నులు ఆర్డర్ ఇచ్చిందని... ఒక లక్ష అంత్యోదయ కార్డుల మంజూరుకు కేంద్రం ఒప్పుకుందని తెలిపారు. రైతుల కు ధాన్యం డబ్బులు ఎప్పటికప్పుడు ఇస్తున్నామని... కేంద్రం సకాలంలో చెల్లింపులు చేస్తోందన్నారు. రేషన్ కార్డుపై రెండు కిలోల గోధుమ పిండి కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో రెండు రోజులుగా కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుతో అదనపు కార్యదర్శి,ఆర్థిక సలహాదారు శాంతమను , అసిస్టెంట్ సెక్రటరీ శుభోద్ కుమార్ సింగ్, డిప్యూటీ సెక్రటరీ జై నారాయణ్ ,ఐఎఫ్ డి డైరెక్టర్ కెఎం ఖల్సా , యుఎస్ ఐఎఫ్ డి సుబోధి , అండర్ సెక్రటరీ జయప్రకాష్ తదితరులు భేటీ అయ్యారు. ఇకపోతే ఢిల్లీలో కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల కేంద్ర పాలిత ప్రాంతాల పౌరసరఫరాల శాఖ మంత్రులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిజగన్ మోహన్ రెడ్డిఅదేశాలు మేరకు మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను శాలువాతో సత్కరించారు... అనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అంశాలపై వినతిపత్రం సమర్పించారు.

## ఎన్నికల కమిషనర్ల నియామకానికి త్రిసభ్య కమిటీ

**మొదటి పేజీ తరువాయి..**
సభ్యుడిగా చేర్చాలని సూచించింది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని ధర్మాసనం పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకాలకూ కొలీజియం తరహా వ్యవస్థ ఉండాలంటూ దాఖలైన పిటిషన్లపై ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. జస్టిస్ కె.ఎం.జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు గత నవంబరులో ప్రకటించింది. ఈ మేరకు భారత ఎన్నికల కమిషనర్‌ల నియామకాలపై సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులిచ్చింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీని ఎన్నికల కమిషన్‌లో అత్యున్నత నియామకాల కోసం ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఎన్నికల కమిషనర్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ల నియామకానికి కొలీజియం తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ కేఎం జోసెఫ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. సిబిఐ చీఫ్ ఎంపిక తరహాలోనే సిఇసి నియామకం జరగాలని ఐదుగురు సభ్యులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఆదేశించింది. కమిటీ సిఫార్సు మేరకు రాష్ట్రపతి మాత్రమే నియమించాలని పేర్కొంది. ప్రతిపక్ష నేత లేదా ప్రతిపక్షంలోని మెజారిటీపార్టీ సభ్యుడు కమిటీలో ఉండాలని సూచించింది. ఈ నియామకాల కోసం పార్లమెంట్ చట్టం చేసే వరకు ఈ నిబంధన కొనసాగుతుందని పేర్కొంది. అలాగే ప్రస్తుత నియామక విధానాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఎన్నికల కమిషన్ సభ్యులను నియమించడానికి ప్రధానితో పాటు సీజేఐ, విపక్ష నేత సభ్యుడిగా ఉండే కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. సుప్రీంకోర్టు జడ్జిలను నియమించడానికి కొలీజియం వ్యవస్థ ఎలా ఉందో ఎన్నికల కమిషనర్లను నియమించడానికి కూడా అలాంటి వ్యవస్థ ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్లమెంట్లో చట్టం చేయాలని కేంద్రాన్ని సుప్రీం ఆదేశించింది. పార్లమెంట్లో చట్టం చేసేంత వరకు ఈ కమిటీనే కొనసాగుతుందని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. మాజీ అధికారి అరుణ్ గోయల్‌ను ఎన్నికల కమిషనర్‌గా నియమించే ఫైల్‌ను 24 గంటల్లో అన్ని విభాగాల నుంచి వాయువేగంతో అనుమతి పొందడంపై సుప్రీంకోర్టు ఇదివరకే కేంద్రాన్ని ప్రశ్నించింది. గోయెల్ నియామక ఫైల్‌ను సమర్పించడానికి ప్రభుత్వ అభ్యంతరాలను ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా జస్టిస్ జోసెఫ్ మాట్లాడుతూ.. గణనీయమైన, ఉదారవాద ప్రజాస్వామ్యం ముఖ్య లక్షణాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యం ప్రజల శక్తితో విడదీయరాని విధంగా ముడిపడి ఉంది. బ్యాలెట్ శక్తి అత్యున్నతమైనది.. అత్యంత శక్తివంతమైన పార్టీలను సైతం గద్దె దింపగలదు..' అంటూ పేర్కొన్నారు. ఇఅ స్వతంత్రంగా ఉండాలి. రాజ్యాంగంలోని నిబంధనలు. కోర్టు ఆదేశాలకు లోబడి న్యాయమైన, చట్టపరమైన పద్ధతిలో వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని జస్టిస్ జోసెఫ్ ఈ సందర్భంగా అభిప్రాయ పడ్డారు. ఈ క్రమంలో జస్టిస్ అజయ్ రస్తోగి ఎన్నికల కమిషనర్లను తొలగించే విధానం సిఇసిల మాదిరిగానే ఉంటుందని ఈ తీర్పునకు జోడించారు.

## పోలీసు బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ రాష్ట్ర పోలీసులకు పతకం

**హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు):** అఖిల భారత పోలీసు బ్యాడ్మిం టన్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర పోలీసులకు పతకం వరించింది. డీసీపీ శ్రీ బాలా, అదనపు డీసీపీ నరసింహారెడ్డి జోడికి రజత పతకం లభించింది. ఈ సందర్భంగా శ్రీబాలా, నరసింహారెడ్డిని రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ అభినందించారు. ఫిబ్రవరి 20 నుంచి 26వ తేదీ వరకు చండీఘర్ వేదికగా 15వ అఖిల భారత పోలీసు బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. శ్రీబాలా రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. నరసింహారెడ్డి సీపీఎస్‌లో అడిషనల్ డీసీపీగా పని చేస్తున్నారు.



# గ్యాస్ సిలిండర్‌తో ఊరేగింపులు, ధర్నాలు

**మొదటి పేజీ తరువాయి..**
నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డితో కలిసి మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ అంటే భారత జనాలను పీడించే పార్టీ అని మంత్రి హరీశ్ రావు అన్నారు. నిండా ముంచిన బీజేపీని ముంచాలని ప్రజలు చూస్తున్నారని వెల్లడించారు. అన్ని వర్గాలను కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో గ్యాస్‌పై ప్రభుత్వం రూ.2.14 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చేదని గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ పూర్తిగా ఎత్తివేసిందని విమర్శించారు. గతంలో గ్యాస్ ధర రూ.400 ఉంటేనే ఆనాడు బీజేపీ గగ్గోలు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి మాటలను మోడీ మరచినా..ప్రజలు మరచిపోలేదన్నారు. మరి ఇప్పుడు రూ.1100 దాటిందని, ఆ పార్టీ నాయకులు ఎందుకు మిన్నకున్నారని ప్రశ్నించారు. ఉపాధిహామీ పథకంలో రూ.30 వేల కోట్లు కోత పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పీఎం కిసాన్ యోజనలో భారీగా లబ్దిదారులను తగ్గించారని వెల్లడించారు. సంక్షేమ పథకాలపై కోతలు పెట్టి బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తున్నదని చెప్పారు. ఎన్నికల తర్వాత గ్యాస్



ధరలు పెంచడం ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలు రాగానే గ్యాస్‌పై 10 పైసలు తగ్గిస్తారని, అవి పూర్తవగానే రూ.100 పెంచుతారని దుయ్యబట్టారు. పూర్తి మోసపూరింగా బిజెపి పాలన ఉందన్నారు.

# ఫార్మా హబ్ తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి..**
ఇస్తున్నామని స్పష్టం చేశారు. టీఎస్ ఐ పాస్‌తో పరిశ్రమలకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. విభజన సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నా.. మౌలిక వసతుల్లో ముందుకు దూసుకెళుతున్నామన్నారు. అగ్రి ఉత్పత్తులు కూడా రాష్ట్రంలో బాగా పెరిగాయని ఆయన అన్నారు. రైతులకు సాయం అందించేందుకు రైతు బంధు తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కూడా రాష్ట్రంలో వేగంగా జరుగుతోందన్నారు. ఆత్మనిర్బర్ భారత్ ప్యాకేజితో చాలా మందికి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. ఇన్వెస్ట్ ఇండియా కూడా పరిశ్రమలకు మరింత సహకారం అందించాలన్నారు. సీఐఐ కూడా కేంద్రం దగ్గర గట్టిగా మాట్లాడి కొత్త పరిశ్రమలకు లబ్ది చేకూరేలా చూడాలని మంత్రి కేటీఆర్ కోరారు. టిఆర్ఎస్ ఎనిమిదిన్నరేండ్ల పాలనలో తలసరి ఆదాయం బాగా పెరిగిందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ. 2.78 లక్షలకు చేరిందన్నారు. పశ్చిమ బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్ర తర్వాత పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. 20 ఏండ్ల క్రితం హైదరాబాద్‌లో పెద్దగా కంపెనీలు లేవు. ఇప్పుడు హైదరాబాద్‌లో అనేక ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఉన్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆవిష్కరణలు, స్టార్టప్‌లను బాగా ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణలో ఎన్నో స్టార్టప్‌లు వచ్చి విజయవంతంగా నడుస్తున్నాయి. తమ ప్రభుత్వం తెచ్చిన టీఎస్ ఐపాస్ బాగా విజయవంతమైందన్నారు. పరిశ్రమలకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. 500 మీటర్ల కంటే తక్కువ విస్తీర్ణం ఉన్న పరిశ్రమలకు సత్వర అనుమతి ఇస్తున్నామని చెప్పారు. మిషన్ భగీరథ పథకాన్ని కేంద్రంతో పాటు చాలా రాష్ట్రాలు కాపీ కొట్టాయని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టును మూడేండ్లలోనే పూర్తి చేశాం. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను ప్రతి ఎకరాకు
అందిస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో కూడా తెలంగాణ అభివృద్ధి చెందిందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయన్నారు. పంజాబ్ కంటే అధికంగా వరి ధాన్యాన్ని పండించామని చెప్పారు. ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి కూడా రైతులకు లబ్ది చేసే చర్యలు తీసుకోలేదు. కానీ సీఎం కేసీఆర్ వ్యవసాయ పెట్టుబడి కోసం రైతుబంధు కింద సంవత్సరానికి రెండుసార్లు ఎకరాకు రూ. 5 వేల చొప్పున ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 24 నుంచి 31 శాతానికి పెంచామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందని స్పష్టం చేశారు.

తెలంగాణ నుంచి అన్ని దేశాలకూ ఔషధాలు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. వ్యాక్సిన్ల ఉత్పత్తికి తెలంగాణలో అన్ని వసతులు ఉన్నాయన్నారు. తెలంగాణ మెడికల్ హబ్‌గా మారిందన్నారు. తెలంగాణ నుంచి అన్ని దేశాలకూ ఔషధాలు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు.

# తెలంగాణలో పరిస్థితులు దారుణం

**మొదటి పేజీ తరువాయి..**
చరమగీతంలా మారాలన్నారు. ఈ సర్కారును బర్తరఫ్ చేయాల్సిన చారిత్రక అవసరాన్ని ఇప్పటికే తెలంగాణ గవర్నర్‌ను కలిసి నివేదించినట్లు చెప్పారు. అటు ఢిల్లీలో రాష్ట్రపతిని కలిసి కేసీఆర్ సర్కారును బర్తరఫ్ చేయాల్సిన అవసరాన్ని తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పాడిందన్నారు. ఈ అత్యవసర పరిస్థితిని గుర్తించి, అందరం కలిసి రాష్ట్రపతిని కలసి, రాష్ట్రంలో నెలకొన్న అరాచకపాలన గురించి విన్నవించాలని ప్రతిపక్షాలకు రాసిన లేఖలో షర్మిల పేర్కొన్నారు. బండి సంజయ్, రేవంత్ రెడ్డి, కోదండరాం, కాసాని జ్ఞానేశ్వర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అసదుద్దీన్ ఓవైసి, తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంభశివరావు, ఎన్ శంకర్ గౌడ్, మందక్రిష్ణ మాదిగలకు షర్మిల లేఖలు రాశారు. చరిత్రలో ఎప్పుడూ లేని రీతిలో అవినీతికి పాల్పడిన వైనాన్ని చూస్తున్నామన్నారు. ప్రాజెక్టుల పేరుతో, రీడిజైనింగ్ పేరుతో వేలాది కోట్ల రూపాయలను దోచేస్తున్న కల్వకుంట్ల కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఐక్యంగా గళమెత్తాలని వైఎస్సార్టీపీ చీఫ్ పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ప్రతిపక్షాలపై కేసులు మోపుతున్నారని మండిపడ్డారు. రాక్షసత్వంతో పోలీసులను పురిగొల్పి, వారిపై ఒత్తిడి తెచ్చి మరీ థర్డ్ డిగ్రీలు ప్రయోగిస్తూ ఆసుపత్రిపాలు చేస్తున్నారన్నారు. స్వరాష్ట్ర ఉద్యమంతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఈ రోజున నోరు తెరవటానికి వీల్లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు, ఆందోళనలకు కూడా అనుమతులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలకు వద్దకు వెళ్లేందుకు వీల్లేకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలు చేసే వారిపై అధికారమదంతో దాడులు చేస్తున్నారన్నారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారిందని అన్నారు. పార్టీ కార్యకర్తల పేరుతో గూండాలను తయారు చేస్తూ, విపక్షాలు చేసే కార్యక్రమాలపై దాడులకు పురిగొల్పుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సర్కారు చేసే తప్పులను వేలెత్తి చూపేవారిని హత్యలు చేసేందుకు, వేధింపులకు గురి చేయటానికి కూడా వెనుకాడని పరిస్థితి ఇప్పుడు రాష్ట్రంలో ఉందన్నారు. కేసీఆర్ నియంత పాలనతో రాజ్యాంగం కల్పించిన భావస్వేచ్ఛకు కూడా చెర పట్టించిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణలో సహజసిద్ధంగా ఉండే సోదరభావం, ప్రజల మధ్య సామరస్యం, ఐక్యత, ఇవి ఏమీ లేకుండా చేస్తున్న విధానాలను మూకుమ్మడిగా ఖండించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఓ యువనాయకుడు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పి ఆందోళన చేయడంతో తీవ్రంగా గాయపరచారన్నారు. తమకు వ్యతిరేకంగా మాట్లాడే ఎవరికైనా ఇదే పరిస్థితి ఎదురవుతుంది అన్న హెచ్చరిక తెలంగాణ సమాజానికి కేసీఆర్ సర్కారు చేసిందన్నారు. ఒక మహిళగా గడిచిన రెండేళ్లుగా తనను అంటున్న మాటలు, చేస్తున్న హేళనలను, హెచ్చరికలను లెక్క చేయకుండా ప్రజలకోసం ముందుకు సాగిపోతున్నానని అడ్డుకునేందుకు యత్నించారన్నారు. ఒక పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న తనను కారులో ఉండగానే టోయింగ్ చేసిన దారుణం ఆంధ్రాపాలకుల హయాంలోనూ చోటు చేసుకోలేదన్నారు. అవినీతిపై గళం విప్పినా తీవ్రంగా స్పందిస్తూ, సంబంధం లేని సెక్షన్లతో కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అమరవీరుల త్యాగాల్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీల మీద ఉందన్నారు.

# ఈశాన్య ఫలితాల ప్రభావం ఉండదు

### సాధారణ ఎన్నికల్లో బిజెపికి దెబ్బతప్పదు
### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,మార్చి2, (ప్రజామంటలు):** త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల శాసన సభలకు జరిగిన ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న లోక్‌సభ ఎన్నికలపై ఉండదని కాంగ్రెస్ విశ్లేషించింది. సాధారణ ఎన్నికల్లో పరిస్థితులు వేరుగా ఉంటాయని అంటోంది. ఇదే విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా సమర్థించారు. సాధారణంగా ఈశాన్య రాష్ట్రాల్లోని పార్టీలు కేంద్ర ప్రభుత్వంవైపు వెళ్తూ ఉంటాయని చెప్పారు. అయితే చాలా మంది నేతలు జాతీయ రాజకీయాలకు కట్టుబడి ఉంటారని తెలిపారు. అటువంటి వారు కాంగ్రెస్, లౌకికవాద పార్టీలు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలకు మద్దతిస్తారన్నారు. ఈశాన్యా రాష్ట్రాలైన మేఘాలయ, త్రిపు,నాగాలాండ్‌లలో ఇటీవలే ఎన్నికలు ముగియగా.. ఈ మూడు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు గురువారం ఉదయం ప్రారంభమైంది. తాజా సమాచారం ప్రకారం వీటన్నిటిలోనూ బీజేపీ కూటమి ప్రభుత్వాలు ఏర్పాటయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఖర్గే మీడియాతో మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల్లోని రాజకీయాలు వేరుగగా ఉంటాయన్నారు. పార్టీలు సాధారణంగా లౌకికవాద పార్టీలకు మద్దతిస్తాయన్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం కాంగ్రెస్ కూటమి ఏర్పడటానికి ఈ పార్టీలు అనుకూలంగా ఉంటాయన్నారు. తమతో జట్టుకట్టి ప్రభుత్వాన్ని



ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ముందడుగు వేయాలని ఈ పార్టీలు కోరుకుంటాయన్నారు. ఇదిలావుండగా, నాగాలాండ్‌లో బీజేపీ-ఎన్‌డీపీపీ కూటమి 35 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. త్రిపురలో బీజేపీ 31 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మేఘాలయలో బీజేపీ గతం కన్నా మూడు స్థానాలను ఎక్కువగా గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఐదు స్థానాల్లో ఆధిక్యత ప్రదర్శిస్తోంది.

# ఈశాన్యంలో కమల వికాసం

**మొదటి పేజీ తరువాయి..**
ఏర్పడబోయే నూతన ప్రభుత్వాల్లో బీజేపీ ఉండే అవకాశం కనిపిస్తోంది. నాగాలాండ్‌లో బీజేపీ కూటమి భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. మేఘాలయలో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్‌పీపీతో చర్చలు జరుపుతోంది. త్రిపురలో బీజేపీ కూటమి సగానికి పైగా స్థానాల్లో ముందంజలో కనిపిస్తోంది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఓ టీవీ చానల్‌తో మాట్లాడుతూ, ఈ ఎన్నికలు బీజేపీకి సకారాత్మక మైనవి అని వ్యాఖ్యానించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభంజనాన్ని ఎవరూ నిరాకరించలేరని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధి వెలుగులను చూస్తున్నాయన్నారు. మేఘాలయలో ఎన్‌పీపీతో పొత్తు అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. ఇకపోతే త్రిపురలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. త్రిపురలో మరోసారి అధికారం దక్కించుకునే దిశగా బీజేపీ దూసుకెళ్తోంది. త్రిపుర బీజేపీ సీఎం మాణిక్ సాహా విజయం సాధించారు. సాహా సుమారు 832 ఓట్ల తేడాతో బోర్డోవాలి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఆశిష్ కుమార్ సాహాపై విజయం సాధించారు. కాగా.. గతంలో త్రిపుర సీఎంగా దేబ్ నియంతృత్వ ధోరణి వల్ల ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ మాణిక్ సాహాను సీఎం చేసింది. ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో... త్రిపురలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భద్రతా బలగాలు మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. ఇక కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ సెపాహిజాలా జిల్లాలోని ధన్‌పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి సబ్రూమ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.



## రాష్ట్రంలో పెట్టుబడుల వరద

**మొదటి పేజీ తరువాయి..**
ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూ భేటీ అయి ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో లక్ష మందికి ఉపాధి కల్పిస్తామని ఫాక్స్ కాన్ ప్రకటించింది. తెలంగాణలో ఫాక్స్ కాన్ పెట్టుబడులపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. లక్ష మందికి ఉపాధి కల్పించడం గొప్ప విషయమన్నారు. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన అనంతరం ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూ ప్రకటించారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒపందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఫాక్స్‌కాన్

**మొదటి పేజీ తరువాయి..**
చేస్తున్నామని మంత్రి కేటీఆర్ ఇప్పటికే వివరించారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో నిధులు వెచ్చించి ప్రజల కోసం తీసుకొస్తున్నదని చెప్పారు. ఉత్పత్తుల ఆవిష్కరణలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేలా




టీ-వర్క్స్‌ను ప్రభుత్వం డిజైన్ చేసిందని, దైనందిన జీవితంలో అవసరమయ్యే వస్తువులను వినూత్నంగా తయారు చేయాలన్న ఆలోచన ఉన్నవారు టీ-వర్క్స్‌కు వస్తే, వారి ఆలోచనలకు అనుగుణంగా వస్తువులను తయారు చేసుకొనే అవకాశం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఇందుకు ఇప్పటివరకు 200కు పైగా అత్యాధునిక యంత్రాల కోసం రూ.110 కోట్లు వెచ్చించామని, మరో రూ.40 కోట్ల వరకు కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చే అవకాశం ఉన్నదని వివరించారు. టీ-వర్క్స్ మొదటి దశ 78 వేల చదరపు అడుగుల్లో ఉన్నదని, ఇందులోనే ఉత్పత్తుల రూపకల్పన, ఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, సోర్సింగ్, మెటీరియల్స్, ఇతర అంశాలపై టీ-వర్క్స్‌లో నిపుణులు అందుబాటులో ఉండి ఆవిష్కర్తలకు సహకరిస్తారని తెలిపారు.

## గవర్నర్‌పై సుప్రీంలో ప్రభుత్వం రిట్ పిటిషన్

**మొదటి పేజీ తరువాయి..**
పిటీషన్ వేసింది. గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించిన 10 బిల్లులను పెండింగ్‌లో పెట్టారని.. ఆమోదించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ.. తెలంగాణ ప్రభుత్వమే సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేయటం సంచలనంగా మారింది. చీఫ్ సెక్రటరీ ఈ పిటీషన్‌ను అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు చేయటం విశేషం. గవర్నర్ తమిళిసై వ్యవహార తీరు బాగోలేదని.. ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకపోవటాన్ని తప్పుపడుతుంది ప్రభుత్వం. ఆరు నెలలుగా 10 బిల్లులను ఆమోదించకుండా తొక్కిపెడుతున్నారని వాదిస్తూ.. గవర్నర్ పరిధి ఏంటీ.. ఎందుకు బిల్లులు ఆమోదించటం లేదనే విషయాన్ని సుప్రీంకోర్టులోనే తేల్చుకోవాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే పిటీషన్ దాఖలు చేస్తూ.. బిల్లులను గవర్నర్ ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఈ పిటీషన్ మార్చి 3వ తేదీన విచారణకు వచ్చే అవకాశం ఉంది. రిట్ పిటీషన్ విచారణతో గవర్నర్ పరిధి ఏంటీ అనే విషయంలో స్పష్టత వస్తుందని.. బీజేపీ పాలనలో గవర్నర్ల తీరును దేశవ్యాప్తంగా తీసుకెళ్లినట్లు అవుతుందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. ఈ ఉద్దేశంతోనే సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే క్రమంలో బీజేపీ వాదన మరోలా ఉంది. రాజ్యంగ పరిధిలో బిల్లులు అంటే.. గవర్నర్ ఆమోదిస్తారని.. రాజ్యాంగ పరిధికి భిన్నంగా ఉంటే బిల్లులను ఎలా ఆమోదిస్తారని ప్రశ్నిస్తుంది. అధికారం ఉంది కదా అని చట్ట, న్యాయ, ప్రజా వ్యతిరేక బిల్లులను పంపిస్తే.. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన గవర్నర్ ఎలా ఆమోదిస్తారని ఎదురుదాడి చేస్తుంది బీజేపీ. గవర్నర్ రాజ్యాంగానికి లోబడి పని చేస్తారని.. ప్రభుత్వాలు చెప్పినట్లు పని చేయరని అంటోంది బీజేపీ..ఎవరి వాదనలు ఎలా ఉన్నా.. సుప్రీంకోర్టులో విచారణపై ఆసక్తి నెలకొంది..

## క్రీడల్లో సత్తా చాటుతున్న భారత్

### ఇతర దేశాలకు పోటీ ఇస్తున్న క్రీడాకారులు
### స్పోర్ట్స్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు):** క్రీడల్లో ఇతర దేశాలకు మనదేశం పోటీ ఇస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ క్రీడలను ప్రోత్సహిస్తున్నారని ఆయన చెప్పారు. సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన.. ఖేలో తెలంగాణ జీతో తెలంగాణ సికింద్రాబాద్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ క్రీడాకారులను సత్కరించారు.

క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథెటిక్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. సుమారు 7వేల మంది క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ ఫెస్టివల్ లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో అమ్మాయిల ప్రదర్శన చాలా బాగుందని కిషన్ రెడ్డి అన్నారు. విద్యార్థులు ఏదైనా క్రీడను ఎంచుకుని దేశానికి పేరు తీసుకురావాలని కిషన్ రెడ్డి కోరారు. దేశ క్రీడల్లో ఓడిపోయిన వారిని వెన్నుతట్టి మోడీ ప్రోత్సహిస్తున్నారని బీజేపీ మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు అన్నారు. దేశంలో ఆట గెలిచే విధంగా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి చూపించారని ఆయన ప్రశంసించారు. క్రీడల్లో భారత దేశాన్ని నెంబర్ వన్ చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కబడ్డీ నేషనల్ గేమ్ అవుతుందన్నారు. వ్యాధులకు దూరంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలని మురళీధర్ రావు చెప్పారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఉప సర్పంచ్ రవి కుమార్

**అక్కన్నపేట్ మార్చి 02 (ప్రజామంటలు):** అక్కన్నపేట్ మండలం మోత్కులపల్లి గ్రామంలో ఇటీవల చనిపోయిన మండల లస్మయ్య కుటుంబ సభ్యులను బీజేపీ



నాయకులు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్) ఆదేశాల మేరకు మడక రవి మోత్కులపల్లి. ఉప సర్పంచ్ మరియు మోత్కులపల్లి బిజెపి నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీ ల బియ్యం అందజేశారు. పాల్గొన్న ఆర్కాల బాలకృష్ణ, చంద్రమౌళి, అర్జున్, రాజు, భాస్కర్, కుమార్, రమేష్, అరవింద్, రాజు, తదితరులు

# పిసిసి చీఫ్‌కు భగవద్గీత గ్రంథాలను అందించిన ఇందు జ్ఞాన వేదిక సభ్యులు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి సన్నిధిలో పీసీసీ చీఫ్ అనుముల రేవంత్ రెడ్డికి త్రైత



సిద్ధాంత భగవద్గీత గ్రంధాన్ని అందజేసినట్లు కమిటీ సభ్యులు బాణాల రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ గ్రంథం శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో సరళ భాషలో వారే స్వయంగా రచించినట్లు ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి, హుజూరాబాద్ కమిటీల అధ్యక్షులు, ఇందు జ్ఞానవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కోరుట్ల ఫిబ్రవరి 02 (ప్రజామంటలు):** పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మహిళల యొక్క చట్టాలు హక్కులు లింగ వివక్షత గూర్చి




మహిళలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు, మహిళల హక్కులను వారి యొక్క విధుల క్లా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కే హేమలత, మెప్మా టిఎంసి సంధ్య మరియు అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీతను ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు అందజేత

**భీమదేవరపల్లి మార్చ్ 02 (ప్రజామంటలు):** త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం భీమదేవరపల్లి మండలంలో నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్




రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వ్రాసిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాలను భీమదేవరపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్ కు ప్రచారంలో భాగంగా గురువారం సభ్యులు అందజేశారు. త్రైత సిద్ధాంత సాంప్రదాయాలు, ఆచారాలను సిద్ధాంతి సదానిరంజన్ వివరించారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల సమ్మేళనమే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి, హుజూరాబాద్ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, బాణాల రవీందర్ రెడ్డి, దాసరి గోపీకృష్ణ, ఇందు జ్ఞాన వేదిక సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# డా. ధరావత్ ప్రీతి నాయక్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

**స్టేషన్ ఘన్‌పూర్ మార్చి 02 (ప్రజామంటలు):** తండాలో పుట్టి ప్రతిభ కనబరిచి లక్ష్యానికి చేరువైన ప్రీతీనీ, ప్రాణాలు పోసే స్థానంలో ఉన్న వ్యక్తులే వేధింపులతో ప్రాణాలు తీయడం పాశవిక చర్య అని, ర్యాగింగ్ కు , జూనియర్ సీనియర్ ల మధ్య వ్యత్యాసాలకు కులం రంగు పులిమి వేధించడం ఉన్నత విద్యా సంస్థలు, పాలన అధికారులు పాటిస్తున్న అనాగరిక విలువలకు పరాకాష్ట అని, ప్రీతీ మృతిపై అనేక అనుమానాలు ఉత్పన్నం అవుతున్నా, వాటిని నివృత్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమనీ పరిహారం కాదు ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలంటే, నిజనిజాలు తేలాలంటే మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనీ ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో వేధింపులు, రాగింగ్ లు, కులం పేర అవమానాలు వివక్ష చూపకుండా ఉండేలా భావితరాల బిడ్డల భవిష్యత్తును కాపాడేలా ప్రభుత్వం తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలనీ, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం పాలకులు అగ్రవర్ణాలకు ఒక న్యాయాన్ని అణగారిన కులాల విద్యార్థులకు మరొక న్యాయాన్ని అవలంబిస్తున్నాయని ప్రియాంక రెడ్డి మృతిపై వారి తల్లిదండ్రులు కోరుకున్న ప్రతీకార న్యాయాన్ని అమలు చేసిన పాలకులు, ప్రీతి తల్లిదండ్రులు కోరుకునే సహజ న్యాయాన్ని కూడా అందియ్యకపోవడం హేయనీయమని మండిపడ్డారు. ఈ దమననీతిని ఎండగడతాం.. అణగారిన వర్గాల బిడ్డల రక్షణ కోసం మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉద్యమిస్తామని సమజంలోనీ అన్ని వర్గాల పక్షాన నిలబడి న్యాయం కోసం



కొట్లాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. పి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నలిమేల నాగరాజు మాదిగ, గోవిందు ఈసాక్ మాదిగ, మారపాక స్వామి మాదిగ, నాయకులూ ఒంటరి భరత్ చంద్ర మాదిగ, బొచ్చు నవదీప్ మాదిగ, బోగి నిఖిల్, కొట్టల అభినయ్, మధ్యల లక్ష్మణ్, నవీన్ నాయక్, శ్రీకాంత్, రాజు యాదవ్, చరణ్, రాం చంద్రం, సాయి కృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్2 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాల ఏర్పాటు
- చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం

**రాయికల్ మార్చి 02 (ప్రజామంటలు)** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాల ఏర్పాటు చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని అల్లి పూర్ గ్రామంలో ఎపిల్ సీజన్ 2 ను ప్రారంభించారు. క్రీడలు స్నేహ భావాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలతోనే ఒత్తిడి లేని విద్య మరియు జీవితం సాధ్యం అని అన్నారు. గ్రామాలలో క్రీడా మైదానాలకు అనువైన స్థలం గుర్తించాలని అందరూ సహకరించి క్రీడా రంగం అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. క్రీడాకారుల కోసం గ్రామాలలో క్రీడామైదానాలు ఏర్పాటుకు కృషి చేసే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి క్రీడాకారులు క్రీడాభిమానుల తరపున ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ పబ్బ కిరణ్ కుమార్ గౌడ్, పాక్స్ చైర్మెన్ రాజలింగం, ఎ0పిటిసి విజయలక్ష్మీ, కో ఆప్షన్ సభ్యులు ముఖీద్, ఉప సర్పంచు సాగర్ రావు, గ్రామ శాఖ రత్నాకర్ రావు, యూత్ అధ్యక్షులు ప్రశాంత్, ఎ0పిటిసి ల ఫోరం దొ0తి నాగారాజు, బిఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, నాయకులు మహేష్, సతీష్, సురేందర్ నాయక్, శ్రీనివాస్, గ0గాదర్, చా0ద్, తిరుపతి గౌడ్, మల్లేష్, శ్రీనివాస్, వార్డు సభ్యులు ముజాజ్, నర్సయ్య ,మద0 శ్రీను, పోతు శ్రీను,



మిట్టపెల్లి రాజేందర్, గణపతి, చిలుముల శ్రీనివాస్, వేణు, మోహెద్, జహాంగీర్, ఫీరొజ్, గ0గారా0, నరేష్, పద్మయ్య, శివ, తాలుకా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో మా కుటుంబాన్ని ఆదుకోండి

**రాయికల్ మార్చి 02 (ప్రజామంటలు):** అత్తమామలు లేరు, కట్టుకున్న భర్త గు0డేపోటుతో మరణించారు. బతుకు బ0డి సాగెదెలా మానవతా దృక్పథంతో మా కుటుంబాన్ని ఆదుకొ0డి అంటూ కంటతడి పెడుతూ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ శోకసంద్రంలో విలపిస్తూ అందరి హృదయాలను కలచివేసిన సంఘటన ఇటిక్యాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన కొల్లూరి చంద్రశేఖర్ బతుకు దెరువు కోసం లక్షల రూపాయల అప్పులు చేసి దుబాయ్ వెళ్ళాడు.విధి వక్రి0చి ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడున్న తోటి మిత్రులు అక్కడే హాస్పిటల్ లో చేర్చి చికిత్స చేయించారు. ఇటీవలే ఇటిక్యాల గ్రామానికి వచ్చి ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా విధి ఆడిన వింత నాటకంలో మరల ఇంటి వద్ద గుండెపోటు రావడంతో హాస్పిటల్ కు తీసుకుపోయే లోపు మరణించాడు. గుంట భూములేని నిరుపేద కుటుంబానికి భార్య లహరి ఇద్దరు చిన్నారులు శివేష్ చంద్ర (10), ఆరాధ్యశ్రీ (8) అనాధలుగా మిగిలారు. చేతిలో చిల్లిగవ్వలేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునే వారు లేక బిక్కుబిక్కు మంటూ కాలాన్ని వెల్లడిస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మానవతావాదులను చేతులెత్తి దండం పెడుతూ వేడుకుంటున్నారు. దాతలు సహాయం చేయాల్సిన ఫోన్ పే నెంబర్ 8179496962, అకౌంట్ నెంబర్



197012010000169 ఐఎఫ్ ఎస్ సి కోడ్ యుబిఐఎన్ 0819701 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇటిక్యాల బ్రాంచ్.ఈ నెంబర్ కు దయగల దాతలు దయచేసి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంటింటా సీనియర్ సిటీజన్స్ కార్డుల పంపిణీ

**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 60 ఏళ్ళు పై బడిన వయోవృద్ధుల (సీనియర్ సిటీజన్స్) కు జిల్లా సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ద్వారా సిఫార్సు చేయబడిన, జిల్లా సీనియర్ సిటీజన్స్ సంక్షేమ శాఖ వారిచే జారీ చేయబడిన గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాష్,హన్మంత రెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్ తదితరులు జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఇంటింటా తిరుగుతూ సీనియర్ సిటీజన్స్ కు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేశారు. గుర్తింపు కార్డులు తమ అసోసియేషన్ ను సంప్రదిస్తే ఉచితంగా అందజేస్తామని, ఈ కార్డుతో విమాన ప్రయాణం లో రాయితీ, దేవాలయాల్లో ప్రత్యేక ఖ్యూ లైన్, తదితర రాయితీలు పొందవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పి.ఆశోక్ రావు, బోబ్బాటి కరుణ, బి. రాజేశ్వర్, పబ్బా శివానందం, రాజ్ మొహన్, సైఫోద్దీన్, విట్ఠల్, గంగరెడ్డి,



గంగాధర్, ఉప్పుగళ్ల మురళీధర్, మనోహర్ రావు, మధుసూదన రావు, రాజ్ గోపాల్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణీ

**గొల్లపల్లి మార్చ్ 02 (ప్రజా మంటలు):** ఇస్రాజ్ పల్లి గ్రామంలో గోర్ల మేకలకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర గంగాధర్, ఉపసర్పంచ్ కొండావెంకటేష్ గౌడ్, వెటర్నరీ డా. ఎస్‌డి మతిన్, పసుమిత్ర శ్రీరాంపద్మ, యాదవ సంఘ అధ్యక్షులు ఓరుపుల రవి, శ్రీరాంల హరీష్, మర్రి లచ్చయ్య, శ్రీరాంల చంద్రమౌలి, లింగన్న, వెంకటేష్, యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కేయూ దినసరి ఉద్యోగుల వేతనాల పెంపుకు విసి హామీ

**సిఐటియు**

**హన్మకొండ మార్చ్02 ( ప్రజామంటలు):** కాకతీయ యూనివర్సిటీలో గత 20-25 సంవత్సరాలుగా దినసరి వేతన (లంసం, క్యాజువల్, కాంట్రాక్టు) ఉద్యోగ కార్మికులుగా పనిచేస్తున్న వారి వేతనాలను అతి త్వరలో పెంచుతామని బోతున్నట్లు కాకతీయ యూనివర్సిటీ వైస్



చాన్సలర్ తెలిపారు. కే యూ లో గురువారం రోజు జరిగిన తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆకుతోట రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేశిని రవికుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగ కార్మికుల సమస్యలపై వీ సీ, రిజిస్ట్రార్ లకు వినతి పత్రం ఇచ్చి చర్చలు జరిపినట్లు తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి వేతనాలు పెరగలేదని వీ సీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్ లర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ.... త్వరలోనే వివిధ డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరికీ కూడా వేతనాలు పెరుగుతాయని, అర్హతలను బట్టి, కేటగిరీల వారిగా ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుందని యూనియన్ నేతలకి ఆయన హామీ ఇచ్చినట్లు.. వర్కింగ్ ప్రెసిడెంట్ దేశిని రవికుమార్ తెలిపారు.

# జనగామ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**తరిగొప్పుల మార్చి 2 (ప్రజామంటలు):** మండలంలోని బొంతగట్టు నాగారం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆకుల తిరుపతి మరణించడంతో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వారి కుటుంబానికి మండల నాయకులు ద్వారా పదివేల ఆర్థిక సహాయం



అందించారు. గ్రామ నాయకులు ఆరువేల రూపాయలు అందించరు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఎంపీపీ హరిత సుదర్శన్ గౌడ్ ఎంపీటీసీలు, భూక్య జుంలాల్ నాయక్ అర్జుల మధుసూదన్ రెడ్డి, నాయకులు ఇరుమల్ల రాజయ్య, భుక్య రవి, సభావాత్ రాజు, ఉప సర్పంచ్ అనంతరం సుధాకర్, గుర్రం మల్లయ్య, మర్రి ఓదేలు, చిలువేరు లింగం, అర్జుల సుధాకర్ రెడ్డి, సుంకరి రాజయ్య, తాళ్లపల్లి పోచయ్య, మర్రి కుమార్, మల్యాల సుధీర్, పొగాకుల రవి, నునవత్ రవి, చెన్నూరి ప్రమీల సంజీవ కంభం సంపత్, ఇరుమల్ల బాపురాజు నాన్ శ్రీనివాస్ కర్ణ కంటి వీర మల్లయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయ చట్టంపై మహిళలకు అవగాహన

**గొల్లపల్లి మార్చ్ 03(ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మహిళలకు సమావేశం ఏర్పాటు



చేసి మహిళల యొక్క హక్కుల గూర్చి సఖి 181 మహిళా హెల్ప్ లైన్ గృహహింస చట్టం 2005 బాల్య వివాహాలు ఆడపిల్లల అక్రమ రవాణా పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు శారీరకంగా మానసికంగా వేధించిన వారికి నిర్భయ చట్టం మహిళలపై అఘాయిత్యాల నిరోధక చట్టం గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లక్క సత్తయ్య, ఉపసర్పంచ్ నరసయ్య, ఎంపీటీసీ లావణ్య జలపతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, పంచాయతీ కార్యదర్శి జీవన్, ఐకెపి సీఏ పూజిత, ఫీల్డ్ అసిస్టెంట్ సత్తవ్వ, అంగన్వాడీ టీచర్స్ స్వప్న, తిరుమల, ఆశ వర్కర్ లక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.



కోరుట్ల జువ్వాడి భవన్ లో జరిగిన సమావేశంలో కోరట్ల కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్గా ఓటరికారి ప్రశాంత్ ను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నియామక పత్రం అందజేశారు. పాల్గొన్న గంగాధర్, భాజన్న కాంగ్రెస్ నాయకులు

# దొంగదెబ్బ తీయడంలో ఆరితేరిన బిజెపి!

మూడు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే గ్యాస్ బాదుడు మొదలయ్యింది. నేడోరేపో..పెట్రో ధరలు కూడా మంటపెట్టడం ఖాయం. గ్యాస్ ధరలను ఇప్పటికే మూడింతలు పెంచారు. ఈ ఎనిమిదేళ్లలో గ్యాస్ ధర రు. 450 నుంచి 1150కి చేరింది. పెట్రో ధరలు కూడా ఇష్టం వచ్చినట్లుగా పెంచుతున్నారు. ఇందులో కిటుకేమిటంటే ఎన్నికలు అయ్యాక మెల్లగా పెంచడం అలవాటు చేసుకున్నారు. మూడు ఈశాన్యా రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతో మార్చి1న గ్యాస్ ధరను 50 పెంచారు. కమర్షియల్ సిలిండర్ ధరను మరింతగా పెంచారు. నిజంగా దీనిని దొంగదెబ్బతీయడం అంటారు. వేదాలు వల్లిస్తున్న బిజెపి ఇలా దొంగదెబ్బ తీయడం అలవాటు చేసుకుంది. ఏ పని చేయకున్నా..జిఎస్టీ వాతలు, ధరల పెంపులో ఆరితేరింది. సమస్యలను పరిష్కరించకుండా నాన్చివేయడంలోనూ దానిని మించిన పార్టీ మరోటి ఉండదు. ఇందుకు తెలుగు రాష్ట్రాలే ఉదాహరణ. విభజన సమస్యలు,నీటి పంపకాలు, విద్యుత్ సంకెళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి నేతలు అమోఘమైన తెలివి తేటలతో రాజ్యం ఏలుతున్నారు. ఇంతగా దోఖా చేస్తున్న వీరు తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో దూకుడు పెంచారు. మరి వీరు సమస్యలపై మాట్లాడకుండా ఎదురుదాడితో వస్తున్నారు. కేవలం కెసిఆర్, జగన్ పాలనపై దుమ్మెత్తి పోయడం ద్వారా అధికారంలోకి రావడమే వీరి ప్రధాన ఎజెండగా మారింది.

పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచడమే కాదు...దేశంలో నీటి సమస్యలను, విద్యుత్ సమస్యలను తీర్చడంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. ఈ యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మల్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని వస్తామని చెప్పిన మోడీ అంతులో పూర్తిగా విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేధిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణ పూర్



రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు అప్పర్ భద్రకు అనుమతి ఇవ్వడంతో ఇప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్న ఆందోళన వస్తోంది. అప్పర్ భద్రకు నిధులు కూడా కేటాయించారు. ఈ క్రమంలో ఎగువన కృష్ణాకు వరదలు వస్తే తప్ప దిగువన ఉన్న తెలుగు రాష్ట్రాలకు నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని నదుల అనుసంధానానికి పూనుకోవాలి. కాళేశ్వరంతో తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కలు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట సమస్యమరింత జటిలం అయ్యింది.కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కులెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. నిజానికి ఈ పంచాయితీలను కేంద్రం తెంచాలి. కానీ కేంద్రం గోడవాటం పిల్లిలాగా వ్యవహరిస్తోంది. దేశంలో ధరలు పెంచాల్సి వచ్చినప్పుడు ఎంత కటువుగా ఉంటున్నారో సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అంతే కటువుగా ఉంటే మంచిది. సమస్యలను సమస్యలుగా చూడడం బిజెపి అలవాటు చేసుకోవాలి. పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలి. నదీజలాలు ప్రజలకు అందాలి. ఈ విధానం అవలంబించకుంటే దేశం మరింతగా వెనక్కిపోతుందని గుర్తించాలి.





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## కారుణ్యం

ఒకప్పుడు ఒక అడవిలో ఒక అందమైన జింక వుండేది. బంగారు వర్ణంలో మెరిసిపోతూ వుండే ఆ జింక శరీరం పై నల్లని మచ్చలు, దాని అందానికి మరింత వన్నె తెచ్చాయి. పచ్చిక బయళ్ళలో తాజా గడ్డిపరకలను తింటూ ఆ జింక ఆనందంగా గంతులు వేసి పరిగెడుతూ వుండేది.దాని ఆనందం చూసి ప్రకృతి అంతా పరవశిస్తూ ఉండేది.



ఒకరోజు, ఆ రాజ్యపు రాజు వేటకు వచ్చాడు. పరివారం అతనిని అనుసరిస్తుండగా కనిపించిన జంతువులపై అతి లాఘవంగా బాణాలు వేసి వాటిని వధిస్తూ అమితానందం పొందుతున్నాడు ఆ రాజు. ఇంతలో అతడి కళ్ళు ఆ అందమైన జింకపై పడ్డాయి. కళ్ళు చెదిరే అందం తో వున్న ఆ జింకను వధించి, ఆ చర్మాన్ని రాజ ప్రసాదానికి తీసుకువెళ్ళి అలంకరిస్తే, ఆ రాజప్రసాదం అందం మరింత ద్విగుణీకృతమౌతుందనుకున్నాడు రాజు.

ఇక ఆ ఆలోచన వచ్చిందే తరువాయి తన వింటికి బాణాలు సంధించి ఆ జింక వెనకాల పడ్డాడు. ప్రమాదాన్ని పసిగట్టిన ఆ జింక రెట్టింపు వేగంతో పరుగులు తీయసాగింది. దానిని ఎలాగైనా అందుకోవాలన్న పట్టుదలతో రథ సారధి గుర్రాలను అదిలిస్తూ, రథాన్ని దాని వెనుకే పరుగులు పెట్టించాడు. ఆ జింక అలుపన్నది లేకుండా అడవిలో పరుగులు తీయడం, దానిని అంతే వేగంతో రథం అనుసరించడం కొనసాగింది. అలా ఆ రథం దట్టమైన ఆ అడవిలో మధ్య భాగానికి ప్రవేశించింది. ఆ రథం వేగం అందుకోలేక రాజపరివారం తలా ఒకదారి పట్టి చెల్లాచెదురయ్యారు.

ఇంతలో ఆ రథం తాలూకు ఒక చక్రం విడిపోయింది. అందువలన రథం సమతుల్యం తప్పి చెల్లాచెదురయ్యింది. గుర్రాలు కింద కూలబడి స్పృహ తప్పాయి. రథసారధి పట్టుతప్పి రథం చక్రాల కింద నలిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు.

రాజు మరో వైపుకు విసిరి వేయబడ్డాడు. ఆ ఊపులో వెళ్ళి పక్కన వున్న చెరువులో పడ్డాడు. దురదృష్టవశాత్తు అతనికి ఈత రాదు. భయంతో ఎవరైనా రక్షించండి, నేను మునిగిపోతున్నాను, నాకు ఈత రాదు" అంటూ బిగ్గరగా కేకలు వేయసాగాడు. సమీపంలో ఉన్న జింక, రాజు అరుపులు విని, అతనిని నీటి నుండి బయటకు లాగింది. వేటాడి చంపాలనుకున్న జింకే అతనిని రక్షించిందన్న సంగతి అర్థమైన రాజుకు తన క్రూర ప్రవర్తనకు సిగ్గు వేసింది. మానవులకు, జంతువులకు వున్న తేడా స్పష్టంగా రాజుకు అర్థమయ్యింది.


మానవులు తమకు హాని తలపెట్ట యత్నించిన వారిపై కక్షలు, కార్పణ్యాలు పెంచుకొని, వారిపై ఎలా పగ సాధిద్దామని ఎదురు చూస్తుంటారు. శరీరం నుండి ప్రాణం పోయేంతవరకు ఆ పగ వారిలో రగులుతునే వుంటుంది.జంతువులు మరొక పక్క ప్రవృత్తిపై ఆధారపడతాయి. ఈ సందర్భంలో తమకు ప్రాణ హాని తలపెట్ట యత్నించిన వారిపై కూడా దయ తలచి రక్షించి దైవత్వాన్ని ప్రదర్శించింది ఆ జింక. అందుకే మానవులు అసుర ప్రవృత్తికి వదిలిపెట్టి, దైవత్వాన్ని సంతరించుకోవడం జీవన విధానంగా మారాలని, అదే ఆధ్యాత్మికకు తొలిమెట్టని వేదం ప్రవచించింది. కళ్ళకున్న అజ్ఞానపు పొరలు విడిపోయాయి. మనసులో పేరుకున్న అజ్ఞానాంధకారం పటాపంచలు అయ్యింది. కారుణ్యం ఉప్పొంగింది. తాను తన ప్రాణాలు రక్షించుకోవాలనుకున్నప్పుడు ప్రదర్శించిన తెగింపు, ధైర్య సాహసాలు గుర్తుకు వచ్చాయి.

తాను రధాన్ని అటు ఇటూ పరిగెత్తించిన వైనంలో చూపించిన సమయస్ఫూర్తితో పాటు తనకు హాని చేయబోయిన మానవుడు, ప్రమాదంలో ఇరుక్కుంటే తన ప్రాణాలకు తెగించి రక్షించడంలో చూపించిన మానవత్వం, కరుణ - వీటిని బట్టి మానవుల కంటే జంతువులు ఎంత ఉన్నతంగా ప్రవర్తిస్తాయో అర్థం చేసుకున్న రాజు, ఇక జీవితంలో వేటాడనని శపథం చేసాడు. అంతేకాకుండా తన రాజ్యంలో నాటి నుండి వేటను, జంతు వధ నిషేదించాడు.

**– సి హెచ్ ప్రతాప్**
**హైదరాబాద్, 95508 51075**

# దూరవాణి ఆవిష్కర్త గ్రాహంబెల్

## మార్చి 3... ప్రపంచ వినికిడి దినోత్సవం



వినికిడి గురించి మానవాళికి ప్రచారం కలిగించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ టెలిఫోన్ ను కనుగొన్న గ్రాహంబెల్ జన్మదినాన్ని ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007, 3న ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 2016కు ముందు దీనిని అంతర్జాతీయ చెవి సంరక్షణ దినోత్సవం అని పిలిచే వారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంధత్వం, చెవుడు నివారణ కార్యాలయం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలెగ్జాండర్ గ్రాహంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర, ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహంబెల్ స్కాట్లాండులోని ఎడిన్‌బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847వ సంవత్సరంలో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్. గ్రాహంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా గ్రాహంబెల్ కు ఆ రోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహంబెల్ 12 ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు.

తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు. విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు. ఇలా కనిపెట్టినదే టెలిఫోను. దీనిని 1876 రూపొందించిన గ్రాహంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలో ఉన్న వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.

గ్రాహంబెల్‌ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూనికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు.

1880వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం ప్రధానం చేసే వోల్టా పురస్కారాన్ని గెలుచుకున్నాడు. దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు). తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి కారణంగానే 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

## హనుమంతుడిలా వినయం అలవర్చుకోవాలి!

### (ఆధ్యాత్మిక చింతన)

సుందరకాండలో సీతమ్మ హనుమని పిలిచి..'అంతమంది వానరులొచ్చి అటుపక్కన సముద్రపు ఒడ్డున ఉండిపోయారు కదా, నువ్వొకడివే కదా ఇక్కడికి వచ్చావు, రేపు రామ, రావణ యుద్ధం జరిగితే ఎంతమంది వానరులు వస్తారు' అని సందేహం వ్యక్తం చేసారు. దానికి హనుమ అంటాడు 'అమ్మా! నీకు తెలుసుకదా,



రాణివాసంలోని మహారాణి దగ్గరకు ఎవర్నయినా పంపాల్సి వచ్చినప్పుడు ప్రభువులు తమ దగ్గరున్న సేవకుల్లో అందరికన్నా పనికిమాలిన వాడెవడో వాడిని పంపిస్తారు. అమ్మా, సుగ్రీవుడు నన్ను పంపించాడంటే నాతో సమానులు, నాకన్నా అధికులున్నారు కానీ, నాకన్నా తక్కువ వాళ్ళు అక్కడ లేరమ్మా అన్నాడు. అదీ వినయం. వినయంలో హనుమంతుడిని మించిన వారు లేరు. అందుకే ఆయన రాముడికి ప్రియభక్తుడయ్యాడు. అందుకే హనుమ పాదాలు పట్టుకుంటే బుద్ధి, వినయం లభిస్తాయంటారు. వినయం వల్ల విజయాలు దక్కుతాయి. వైఫల్యాలూ వనరుల్లాంటివి. వాటిని సానుకూల దృక్పథంతో జీవన పురోభివృద్ధికి వినియోగించాలి. సమస్యలు ఉత్పన్నం కావడానికి దారితీసిన అంశాలే పరిష్కార మార్గాలకూ కొత్తదారులు చూపుతాయి. అవరోధాలు, అపజయాలు, కష్టాలు మనసుపై కొంత ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా మనిషి ఆరోగ్యాన్ని పాడుచెయ్యజూస్తాయి. ఒక్కోసారి అదీ మంచికేనని ఆలోచించే స్థాయికి మనిషి ఎదగాలి. శరీరం వ్యాధిగ్రస్తం అయినప్పుడు తెల్ల రక్తకణాలు పుట్టుకొచ్చి శత్రుకారకాలతో పోరాడతాయి. అదే రీతిన మనసు బాగా లేనప్పుడు 'తెలివి' రంగంలోకి దూకి మనిషిని అప్రమత్తం చేస్తుంది. ఇదంతా సహజాతి సహజంగా జరిగే ప్రాకృతిక ప్రామాణిక చర్య. ఇవన్నీ తెలియాలంటే మనిషి మనసు స్థిమితంగా ఉంచుకుని, సూక్ష్మస్థాయిలో జరుగుతున్నదాన్ని గమనించడం అలవరచుకోవాలి. ఆధ్యాత్మిక సత్యాలు, వైజ్ఞానిక వాస్తవాలు కేవలం గమనింపు ద్వారానే బయటపడతాయి. హనుమంతుడిలాగా వినయంగా ఆలోచిస్తే..అన్నీ చక్కబడతాయని గుర్తించాలి.

# ధర్మపురి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

దక్షిణ కాశీగా, నవ నారసింహ క్షేత్రాలలో ఉత్కృష్ట మైనదిగా, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రైమూర్త్య నిలయంగా గోదావరి తీరాన వెలసియున్న తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో 03-03-2022 నుండి 15-03-2022 వరకు 13 రోజుల పాటు జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ శ్రీ వెంకటేశ్వర స్వామి వారల వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, గారు జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆదేశములు, సూచనలను పాటిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అసౌకర్యం కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, పునరుద్ధరణ కమిటీ, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది పర్యవేక్షణలో బ్రహ్మోత్సవముల సందర్భముగా దేవాలయము లోపల వెలుపల, అన్ని వసతి అవసరమైన చోట్ల రంగులు/సున్నాలు వేయించడం పూర్తయింది. భక్తుల సౌకర్యార్థం దేవాలయము లోసల వెలుపల ప్రత్యేక క్యూలైన్స్, కౌంటర్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

దాతల సహకారంతో దేవాలయం లోపల ఆవరణలో నీడ కోసం రేకుల షెడ్లు, కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది.

భక్తుల సౌకర్యార్థం దేవాలయము లోపల, వెలుపల, గోదావరి నది తీరములో తడుకలతో చలువ పందిర్లు, స్త్రీలు బట్టలు మార్చు కోవడానికి వీలుగా ప్రస్తుతము గల శాశ్వత డ్రెస్ చెంజింగ్ రూమ్స్ తో పాటు అధనముగా తడుకలతో డ్రెస్సింగ్ రూములు కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

బ్రహ్మోత్సవాలు విస్తృత ప్రచారం నిమిత్తం పూర్వపు ఉమ్మడి జిల్లాలు అయిన కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పాటు మహారాష్ట్రలోని నాందేడ్ జిలాలకు వాల్ పోస్టర్లు, కరపత్రములు మరియు






ప్రధాన రహదారులలో జాతర ఫ్లెక్సిలు, దేవాలయ మునకు, గోదావరి నదికి సూచించే సైన్ బోర్డులను, ఫ్లెక్సి బ్యానర్లు ఏర్పాటు చేసి భక్తులకు తెలియ పర్చుటకు చర్యలు గైకొనబడు తున్నవి.

మంత్రి ఈశ్వర్ సూచనల ప్రకారం గత సంవత్సరము కంటే రెండు రాజగోపురములకు, దేవాలయ ములకు, ఆర్చలకు అదనముగా విద్యుత్ దీపాలం కరణ, లైటింగ్ బోర్డులు, లైటింగ్ వేయించడానికి చర్యలు తీసుకుంటున్నారు. గతములో కంటే ఈ సంవత్సరము అదనముగా పూల అలంకరణ, ప్రధాన దేవాలయములతో పాటు అనుబంధ ఆలయములకు అలంకరణ, కళ్యాణోత్సవ వేదిక ప్రత్యేక అలంకరణ, బ్రహ్మ పుష్కరిణి, ఇతర అవసర మైన ప్రదేశములలో అలంకరణ చేయడానికి చర్యలు గైకొన బడుచున్నవి.

భక్తుల సౌకర్యార్థం దేవస్థానము పక్షాన, స్వచ్ఛంద సంస్థలు మరియు దాతల సహాకారంతో దేవాలయం - లోపల, వెలుపల, గోదావరినది తీరములో, ఇతర చోట్ల మంచి నీటి చలివేంద్రముల ఏర్పాటు చేయుటతో పాటు శ్రీస్వామి వారి దర్శనార్థం వచ్చు భక్తులకు చల్లటి మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు వితరణ చేయడానికి చర్యలు గైకొన బడుచున్నవి. బ్రహ్మోత్స వముల సందర్భముగా క్షేత్రానికి విచ్చేయు భక్తులకు భోజన వసతి స్థానిక ప్రజాప్రతి నిధులు, ఆర్యవైశ్య, వర్తక సంఘం, రైస్మిల్లర్స్, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్తుల సహాకారంలో ఉచిత అన్నదానం చేయడానికి చర్యలు గైకొన బడుచున్నవి. భక్తుల సౌకర్యార్థం ఈ సంవత్సరం లక్ష లడ్డు ప్రసాదం, 25 క్వింటాల్ల పులిహోర ప్రసారం తయారు చేయించి భక్తులకు విక్రయిం చడానికి వీలు కల్పిస్తున్నారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ ద్వారా స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గార్లతో జాతర ఏర్పాట్లను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యము వాటిల్ల కుండా తక్షణ చర్యలు గైకొనుటకు సమన్వయంతో జాతరను నిర్వి ఘ్నముగా జరుపుకొనుటకు చర్యలు గైకొనబడుతున్నవి. జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా, అడిషనల్ కలెక్టర్ మకరంద్, ఎస్పీ భాస్కర్ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సూచనలు చేశారు.



## ప్రీతి ఆత్మహత్య కేసులో

# ప్రభుత్వం చర్యలు

### అనస్థీషియా విభాగం హెచ్ఓడీ నాగార్జునరెడ్డిపై బదిలీ వేటు

**వరంగల్,మార్చి2 (ప్రజామంటలు):** మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య కేసులో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేఎంసీ హెచ్ఓడీపై వేటు వేసింది. ప్రీతిని వేధించిన సీనియర్ విద్యార్థి సైఫ్‌ను మందలించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలపై ఇటీవల ఎంజీఎంలో త్రిసభ్య కమిటీ విచారణ జరిపింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా అనస్థీషియా విభాగం హెచ్ఓడీ డాక్టర్ నాగార్జునరెడ్డిపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఆయన్ను భూపాలపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల అనస్థీషియా విభాగం హెచ్ఓడీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే సైఫ్‌ను పోలీసులు కస్టడీ లోకి తీసుకున్నారు. ఖమ్మం జైలు నుంచి వరంగల్ కు తీసుకువచ్చారు. సైఫ్‌ను నాలుగు రోజుల పాటు పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. సైఫ్‌ను వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఉంచి పోలీసులు విచారిస్తున్నారు. కస్టడీలో మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

## ప్రీతి కేసును తప్పదోవ పట్టిస్తున్నారు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన ఠాక్రే

**వరంగల్,మార్చి2(ప్రజామంటలు):** మెడికో ప్రీతి ఆత్మహత్య ఘటనపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రీతి విషయంలో తమకు చాలా అనుమానాలు ఉన్నాయని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం



చేయాలని కోరుతున్నారు. ర్యాగింగ్ వల్ల ప్రీతినే ఆత్మహత్య చేసుకుందని ఈ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే ఆరో పించారు. ఎంబీబీఎస్ చదివి ఎండి కావాలనుకున్న ప్రీతి ఆత్మహత్య చేసుకునే అంత పిరికిది కాదని చెప్పారు. ఒక మెడికల్ కాలేజీ విద్యార్థి చనిపోతే.. ఇప్పటివరకు తోటి విద్యార్థులు ఆమె కుటుంబసభ్యుల్ని పరామర్శించకపోవడం దారుణమన్నారు. ప్రీతి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాణిక్ రావు ఠాక్రే.. ఆమె కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. విద్యార్థులు ఒత్తిడిగి గురవుతున్నారని మాణిక్ రావు ఠాక్రే ఆరోపించారు. ప్రీతి నాలుగు గంటల పాటు ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న సమయంలో ఏం జరిగిందో ఆమె కుటుంబసభ్యులకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా.. విద్యాశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలని.. కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## డబుల్ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు

### అధికార పార్టీ ఎమ్మెల్యే రేఖానాయక్ ఆగ్రహం

**నిర్మల్,మార్చి2(ప్రజామంటలు):** ఖానాపూర్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీకి లక్కీ లాటరీ నిర్వహించారు. 400 డబుల్ బెడ్ రూం ఇండ్లకు.. 706



మందిని అర్హులుగా ఎంపిక చేశారు. అయితే.. అర్హుల ఎంపికలో అధికారులు తప్పులు చేశారని ఎమ్మెల్యే రేఖానాయక్ ఆరోపించడం వివాదంగా మారింది. అధికారుల ఎంపిక జాబితాలో తప్పులు ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యేనే ఆరోపిస్తున్నారని.. అలాంటప్పుడు లాటరీ ఎలా నిర్వహిస్తారని లబ్దిదారులు ఆందోళన చేపట్టారు. మరోవైపు అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ఎమ్మెల్యే రేఖానాయక్‌తో.. కాంగ్రెస్ నేతలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

## కొండగట్టు చోరీని

# ఛేదించిన పోలీసులు

### నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడి

**జగిత్యాల,మార్చి2(ప్రజామంటలు):** కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో గత నెల 23న జరిగిన చోరీ కేసులో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. జగిత్యాల ఎస్పీ భాస్కర్ నిందితుల వివరాలను బుధవారం వెల్లడించారు. కాగా చోరికి పాల్పడిన వాళ్లు ఏ దారిలో వెళ్లారనే కీలకమైన సమాచారాన్ని రాబిన్ అనే పోలీసు జాగిలం అందించింది. దొంగలు తాగి పడేసిన బీర్ బాటిల్స్ ని పసిగట్టి విచారణ వేగవంతం చేయడానికి సహకరించింది. ఆ బాటిల్స్ పై ఉన్న వేలి ముద్రల ఆధారంగా నిందుతుల ఆధార్ ను గుర్తించగలిగారు. ఈ నేపథ్యంలో ఎస్పీ భాస్కర్.. 'థాంక్యూ రాబిన్' అంటూ ఆప్యాయంగా కరచాలనం చేశారు. పరారిలో ఉన్న నిందుతులు కర్ణాటకలోని బీదర్ లో తల దాచుకున్నారు. 10 బృందాలుగా వెళ్లిన పోలీసులు నిందుతుల్ని పట్టుకున్నారు. వాళ్లలో ముగ్గురు పట్టు బడగా, మరో నలుగురు పరారిలో ఉన్నారు. వాళ్లను పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్పీ భాస్కర్ వెల్లడించారు.

## ఓఆర్ఆర్‌పై కొల్లూరు వద్ద లారీ బీభత్సం

### అదుపుతప్పి పడిపోవడంతో ముగ్గురు మృతి

**సంగారెడ్డి,మార్చి2(ప్రజామంటలు):** సంగారెడ్డి జిల్లా కొల్లూరు వద్ద ఔటర్ రింగురోడ్డుపై లారీ బీభత్సం సృష్టించింది. ఓఆర్ఆర్‌పై వేగంగా వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుడిసెలోకి దూసుకెళ్లింది. అక్కడితో ఆగకుండా ఓఆర్ఆర్ పక్కన చెట్లకు నీళ్లుపోస్తున్న కార్మికులను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్‌సహాయంతో లారీని అక్కడిన ఉంచి తొలగించారు. మృతులను బాబు రాథోడ్, కమలీబాయ్, బసవప్ప రాథోడ్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాలుగురోజుల పోలీస్ కస్టడీకి సైఫ్

### ఖమ్మం జైలు నుంచి వరంగల్‌కు తరలింపు

**వరంగల్,మార్చి2(ప్రజామంటలు):** డాక్టర్ ప్రీతి మృతి కేసులో సైఫ్ ను పోలీసులు కస్టడీ లోకి తీసుకున్నారు. ఖమ్మం జైలు నుంచి వరంగల్‌కు తీసుకువచ్చారు. సైఫ్‌ను నాలుగు రోజుల పాటు పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. సైఫ్‌ను వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఉంచి పోలీసులు విచారిస్తున్నారు. కస్టడీలో మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. ఈ కేసుకు సంబంధించి ప్రీతి కుటుంబసభ్యులు కీలకమైన ఆరోపణలు చేశారు. కేసుకు సంబంధించి సరైన విచారణ జరగడం లేదని ముందు నుంచి చెబుతున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులే విచారణ అధికారులుగా ఎలా ఉంటారని ప్రీతి తండ్రి ప్రశ్నిస్తున్నారు. ప్రీతిని సైఫ్ వేధిస్తున్నారంటూ మొదట ఏసీపీ బోనాల కిషన్‌కు ప్రీతి తండ్రి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ పట్టించుకోకపోవడంతో రెండు రోజుల తర్వాత ప్రీతి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని ప్రీతి కుటుంబసభ్యులు ఆరోపించారు. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులే విచారణ జరపడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మరోవైపు ప్రీతి సోదరుడు పృథ్వీ మాట్లాడుతూ... ప్రీతి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆధారాలు లేవన్నారు. మా అక్క ప్రీతి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. తాము ఆరోపణలు చేస్తున్న ఏసీపీనే విచారణ అధికారిగా ఉన్నారని... ర్యాగింగ్ కమిటీలోనూ ఏసీపీ తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటారని మండిపడ్డారు. కౌన్సిలింగ్ ఇచ్చామంటున్నారు కానీ, మా అక్క చెప్పలేదని పృథ్వీ తెలిపారు.

అలాగే ప్రీతి కేసుకు సంబందించి ఆమె సోదరుడు పృథ్వీ విడుదల చేసిన ఒక వీడియో సంచలనంగా మారింది. తన సోదరికి, సైఫ్‌కి కలిపి కౌన్సిలింగ్ ఇచ్చామని చెప్పిందంతా పూర్తి అబద్ధమని తెలిపాడు. హెచ్‌వోడీ పిలిచి తన సోదరిని కనీసం ఎలాంటి వివరణ



అడక్కుండా తిట్టాడని పేర్కొన్నారు. సైఫ్‌కు పూర్తి సపోర్టివ్‌గా ఉన్న నాగార్జునరెడ్డితో కమిటీని ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించాడు. అలా కమిటీని ఏర్పాటు చేస్తే సైఫ్‌కి ఫేవర్‌గానే రిపోర్ట్ ఇస్తాడు కదా? అని ప్రశ్నించాడు. నిమ్స్‌లో ప్రీతి పొత్తి కడుపు వద్ద సర్జరీ చేశారని పృథ్వీ తెలిపాడు. ఆ సర్జరీ ఎందుకు చేశారనేది తెలియడం లేదన్నాడు. అలాగే ప్రీతికి చేతిపై గాయం ఉందని వెల్లడించాడు. ప్రీతికి పూర్తిగా శరీరంలో బ్లడ్ డయాలిసిస్ చేశారని తెలిపాడు. బ్లడ్ డయాలసిస్ చేస్తే.. పోస్ట్ మార్టంలో ప్రీతి బాడీలో ఉన్న ఇంజెక్షన్ గురించి ఎలా తెలుస్తుందని ప్రశ్నించాడు. నిమ్స్‌లో ఏం వైద్యం చేశారనేది తమకు చెప్పాలని ప్రీతి సోదరుడు పృథ్వీ డిమాండ్ చేశాడు. ర్యాగింగ్ కమిటీపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నాడు. నాగార్జున రెడ్డి తప్పు చేసిన వ్యక్తి అయితే అసలు అతన్ని ర్యాగింగ్ కమిటీలో ఎందుకు ఉంచుతారని ప్రశ్నించాడు. ప్రీతి సెల్ ఫోన్‌లో మెసేజ్‌లను తాను చెక్ చేశానని పృథ్వీ వెల్లడించాడు. తనకు కనిపించని మెసేజ్‌లు పోలీసులకి ఎలా కనిపించాయని నిలదీశాడు. నాగార్జున రెడ్డి కమిటీ రిపోర్ట్‌ను మార్చి ఉంటారని పృథ్వీ పేర్కొన్నాడు.

# మోడీ ప్రధాని కావడం ప్రజల దురదృష్టం

## గ్యాస్ ధరలపై మండిపడ్డ బిఆర్ఎస్

## కరీంనగర్ ఆందోళనలో మంత్రి గంగుల విమర్శలు

**కరీంనగర్,మార్చి2(ప్రజామంటలు):** భారతదేశానికి మోడీ ప్రధాని కావడం ప్రజల దురదృష్టమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదానీకి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకే గ్యాస్ ధరలను



పెంచారని మోడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలపై ఆడబిడ్డలు ఆలోచించాలన్నారు. కరీంనగర్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. రోడ్డు ప్రక్కన కట్టెల పొయ్యి పై వంట చేస్తూ నిరసన తెలిపారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి.. ప్రధాని దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గంగుల కమలాకర్ అన్నారు. నరేంద్ర మోడీ నిరంకుశ పాలన నశించాలని ఆరోపించారు. పెరిగిన ధరలు తగ్గించే వరకు ఆడబిడ్డలు చేపట్టే ఉద్యమానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. పెంచిన గ్యాస్ ధరల్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావడంతో.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి పేద, మధ్య తరగతి ప్రజలపై ఊహించని భారాన్ని మోపిందని మంత్రి గంగుల ఆరోపించారు. అన్ని వర్గాలను కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం మోసం చేసిందదని విమర్శించారు. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో గ్యాస్‌పై ప్రభుత్వం రూ.2.14 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చేదని గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ పూర్తిగా ఎత్తివేసిందని విమర్శించారు. గతంలో గ్యాస్ ధర రూ.400 ఉంటేనే ఆనాడు బీజేపీ గగ్గోలు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి మాటలను మోడీ మరచినా..ప్రజలు మరచిపోలేదన్నారు. మరి



ఇప్పుడు రూ.1100 దాటిందని, ఆ పార్టీ నాయకులు ఎందుకు మిన్నకున్నారని ప్రశ్నించారు. ఉపాధిహామీ పథకంలో రూ.30 వేల కోట్లు కోత పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బిఆర్ఎస్నేతలు పలువురు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

### నగరంలో ధర్నాలో మంత్రి తలసాని డిమాండ్

**హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు):** పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఎంజీ రోడ్డులో గల గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆందోళనకు దిగింది. గ్యాస్



సిలెండర్‌లతో నిరసన, ధర్నా చేపట్టారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మహిళలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్యాస్ ధరలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. మోదీ ఎన్నికల సందర్భంగా గ్యాస్‌కు దండం పెట్టి ఓటు వేయాలని చెప్పారని... కానీ ఇప్పుడు ధరలు రూ.1150 దాటిందన్నారు. కేంద్ర ఫ్లైట్ చార్జీలు తగ్గించిందని... విమానాల్లో పేదలు వెళ్తారా అని మంత్రి ప్రశ్నించారు. ప్రతి బడ్జెట్ తర్వత గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్యాస్ ధరలు రూ.50 పెంచడంతో... ఇప్పుడు రూ.1155కు చేరిందన్నారు. మోదీ వచ్చాక దాదాపు రూ.750 గ్యాస్ ధర పెరిగిందని తెలిపారు. దీని వల్ల నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరుగుతాయన్నారు. సబ్సిడీ ఇస్తున్నాం అని చెప్పారని.. ఏటా బ్జడెట్‌లో సబ్సిడీ నిధులను కేంద్రం తగ్గిస్తోందని అన్నారు. మోదీకి పాలించే హక్కు లేదని... వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. పేదల నడ్డి విరిచే ప్రధాని ఎవరికీ అవసరం లేదన్నారు. పేదల బ్రతుకులు దుర్భరంగా మారాయన్నారు. కేంద్రం తెలంగాణపై సవితి తల్లి ప్రేమ చూపిస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## శ్రీచైతన్య కాలేజీలోకి

# ఎంపికి అనుమతి నిరాకరణ

### యాజమాన్యం తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి

### కాలేజీ ముందు ధర్నాకు దిగిన ఎంపి

**హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు):** నార్సింగిలోని శ్రీచైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య ఘటనపై ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీరియస్ అయ్యారు. సాత్విక్ ఆత్మహత్య పట్ల కాలేజీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు వెంకటరెడ్డి స్వయంగా శ్రీ చైతన్య కాలేజీకి వెళ్లారు. కాలేజీ లోపలికి వెళ్లకుండా తనను అడ్డుకున్న సిబ్బందిపై మండిపడ్డారు. అనంతరం కాలేజీ ఆవరణలో దీక్ష చేపట్టారు. కాలేజీ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని పోలీసులను ప్రశ్నించారు. ర్యాంకుల పేరుతో విద్యార్థుల ప్రాణాలు తీస్తున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. సాత్విక్ సూసైడ్ నోటులో పేర్కొన్న నలుగురిపై చర్యలు తీసు



కోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన నలుగుర్ని అరెస్ట్ చేసే వరకు దీక్ష కొనసాగిస్తానని చెప్పారు. సాత్విక్ ఘటనపై కాలేజీ యాజమాన్యం వివరణ ఇవ్వాలని కోరారు. సమాచారం అందుకున్న ఏసీపీ రమణగౌడ్ చైతన్య కాలేజ్ వద్దకు చేరుకుని కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. ఆందోళన చేయవద్దని.. సాత్విక్ కేసుపై విచారణ జరుగుతోందని చెప్పారు.

## బిజెపికో హటావో.... దేశ్‌కో బచావో

### పాలమూరు సభలో మంత్రి శ్రీనివాస గౌడ్ ఆందోళన

**మహబూబ్‌నగర్,మార్చి2(ప్రజామంటలు):** పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం మంత్రి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నల్లదుస్తులు ధరించి కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. నరేంద్ర మోడీ నిరంకుశ పాలన నశించాలని ఆరోపించారు. పెరిగిన ధరలు తగ్గించే వరకు ఆడబిడ్డలు చేపట్టే ఉద్యమానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని మంత్రి చెప్పారు. పెంచిన గ్యాస్ ధరల్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావడంతో.. కేంద్రంలోని



బీజేపీ ప్రభుత్వం మరోసారి పేద, మధ్య తరగతి ప్రజలపై ఊహించని భారాన్ని మోపిందని మంత్రి గంగుల ఆరోపించారు. అన్ని వర్గాలను కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం మోసం చేసిందదని విమర్శించారు. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో గ్యాస్‌పై ప్రభుత్వం రూ.2.14 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చేదని గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ పూర్తిగా ఎత్తివేసిందని విమర్శించారు. బీజేపీకి హటావో దేశ్ కి బచావో అంటూ నినాదాలు చేశారు. మహిళలతో కలిసి ధర్నా లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింలు, ముడా చైర్మన్ వెంకన్న ముదిరాజ్, జిల్లా రైతు బంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు శంతన్న యాదవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు రెహమాన్ పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణలో బాగుపడ్డది

# కెసిఆర్ కుటుంబమే

### ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదు: బండి

**హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు):** ప్రత్యేక తెలంగాణ వచ్చినా.. ఎవరి బతుకులు కూడా బాగుపడలేదని కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని వెల్లడించారు. వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే కాదు.. హత్య చేస్తే ఈ ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. మాజీ ఎంపీ భూర నర్సయ్య గౌడ్



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో అత్యాచారాలు చేసే వాళ్ళు బీఆర్ఎస్, ఎంఐఎం వాల్లే అయి వుంటున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాకముందు ఆర్టీసి ఉద్యోగులు ఉద్యమం చేస్తే వచ్చిన తెలంగాణలో ఆర్టీసి ఉద్యోగుల పరిస్థితి నేడు దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం కట్టిన రైతులకు ఏమి ఉపయోగం లేదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీరు రాకుండా కేసీఆర్, హరీష్ రావు సంతకాలు చేసి అన్యాయం చేశారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు డైవర్ట్ చేస్తున్నారన్నారు. మోడీ ఇస్తున్న డబ్బులు కేసీఆర్ దోచు కుంటున్నారని తెలిపారు. ఈ ఆరు నెలలుగా ముఖ్యమంత్రి ఎప్పుడు అభివృద్దిపై మాట్లాడలేదని.. అభివృద్ధిపై ముఖ్యమంత్రి చర్చకు రా అని అడిగిన రావడం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గతంలో ఉన్న మంచి సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలనీ అన్నారు.

# దేశ సమస్యలపై పోరుబాట

### 10న జంతర్‌మంతర్ వద్ద కవిత ధర్నా

**హైదరాబాద్,మార్చి2(ప్రజామంటలు):** దేశం కోసం.. దేశ భవిత కోసం.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత నిరాహార దీక్ష చేయబోతున్నారు. ఈనెల 10వ తేదీ ఢిల్లీలో ఈ దీక్షకు రెడీ అవుతున్నారు. దేశ రాజధాని జంతర్ మంతర్ దగ్గర.. ఒక్క రోజు దీక్షకు దిగుతున్నారు. భారత్ జాగృతి ఆధ్వర్యంలో.. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ పై ఈ దీక్ష చేపట్ట నున్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా బిల్లును సభలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ.. ఎమ్మెల్సీ కవిత దీక్షకు దిగుతున్నారు. మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్ తోపాటు తెలంగాణ రాష్ట్రానికి ఎంపీ సీట్లను పెంచాలని.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే డిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు కవిత. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం జనాభా లెక్కలు కూడా చేయలేదన్నారు. బీసీ జనాబా లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ ప్రకారం ఎవరి హక్కులు వాళ్లకు రావాలని స్పష్టం చేశారు.

## వేసవిలో మంచినీటి ఎద్దడి రావద్దు

### అధికారులకు మంత్రి దయాకర్ రావు ఆదేశాలు

**హైదరాబాద్,మార్చి2, (ప్రజామంటలు):** ఎండాకాలంలో ఎక్కడా మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. సమస్యన్నచోటును గుర్తించి తోణం అక్కడ పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. అలాగే అన్ని రిజర్వాయర్లు నిండిఉండేలా ఇప్పుడే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులంతా సర్వ సన్నద్ధంగా ఉండి, సమన్వయంతో పనిచేయాలన్నారు. రానున్న ఎండాకాలం నేపథ్యంలో మంచినీటి సరఫరాపై హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో అధికారులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంచినీటి సరఫరాపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఎండాకాలంలో కూడా నిర్ధేశిత నీటిని ప్రజలకు నాణ్యంగా అందించాలన్నారు. ఎక్కడైనా కరెంటు సమస్యలు వచ్చినప్పటికీ నీటి సరఫరా ఆగొద్దని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని తెలిపారు. పంపుల మెయింటెనెన్స్ సరిగా చేయాలని, పైప్‌లైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లు, అంగన్ వాడీలు, ప్రభుత్వ కార్యాలయాలకు మంచినీరు సక్రమంగా అందాలని చెప్పారు. ఏడాది ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, నీటి సరఫరాకు ఆటంకాలు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

**స్టేషన్ ఘన్‌పూర్ మార్చి 02 (ప్రజామంటలు):** సబ్ కాంట్రాక్టర్ శివరాత్రి కొమురయ్య నుంచి సీసీ రోడ్డు పనుల బిల్లులో విషయంలో రూ.50వేలు లంచం తీసుకున్న పంచాయతీ కార్యదర్శిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి..జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం శివునిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కుర్ర చిరంజీవి మొదటగా కొమురయ్య దగ్గర నుంచి రూ.15 వేలు తీసుకున్నాడు. ఆ తరువాత మరో రూ.50 వేలు లంచం ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో ఏసీబీ కొమురయ్య అధికారులను ఆశ్రయించాడు. దింతో పక్క ప్లాన్ ప్రకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి చిరంజీవి డబ్బులు తీసుకుంటుండగా గురువారం రెడ్ హ్యాండెడ్‌గా వరంగల్ ఏసీబీ వరంగల్ నేతృత్వంలో దాడులు చేసి



పట్టుకున్నారు. కాగా అతడు గతంలో ములుగు జిల్లా మంగపేట మండలం సుంచిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, ఇన్చార్జి ఈవో పీఆర్డి గా పనిచేసాడు. ఆ తరువాత ములుగు మండలం జంగాలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా చేసినంతరం జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం శివుని పల్లి గ్రామ పంచాయతీ ఈవోగా పనిచేస్తున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా జనగామ నుండి ప్రభాకర్, సాయికిరణ్

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ లో తిరుపతిలో జరుగనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కమిటీ లో జనగామ నుండి ఇద్దరు కవి, కళాకారులకు అవకాశం లభించింది. ఏప్రిల్ 8,9 తేదిల్లో మహతి ఆడిటోరియంలో 5వేల మంది కవులు





కళాకారుల సమూహంలో అత్యంత వైభవోపేతంగా జరిగే ప్రపంచ సాహితి బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా జనగామ నుండి శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, శ్రీశ్రీ కళావేదిక యువజన అధ్యక్షులు చిలుమోజు సాయికిరణ్ ను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ గుర్రం జాషువా అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నియమించారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి దిగ్విజయం చేసే దశలో కృషి చేస్తామని ప్రభాకర్ సాయికిరణ్ పేర్కొన్నారు. ఇరువురి నియామకం పట్ల జనగామ జి.వై. గిరి ఫౌండేషన్ చైర్మన్ జి. కృష్ణ, కవి హృదయం సాహితీ వేదిక వ్యవస్థాపకులు పెట్రోజు సోమేశ్వర చారి, జరసం అధ్యక్షులు ఆయిలా సోమ నరసింహచారి, డాక్టర్ వేముల సదానందం, చాపల మహేందర్, అంబాల శివ నాథ్ గౌడ్, కార్యదర్శి కొట్టే శ్రీలత , యువజన ఉపాధ్యక్షురాలు మాదంశెట్టి వరూధిని తదితరులు అభినందనలు వ్యక్తం చేశారు.

## ఆదిత్య ఆసుపత్రిలో అన్నదానం చేసిన కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చిన్నగేటు దగ్గర ఉన్న ఆదిత్య ఆసుపత్రిలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి గురువారం



అన్నదానం చేశారు. ప్రతినిత్యం ఆసుపత్రికి వచ్చే వారికి డాక్టర్ బిక్షపతి మధ్యాహ్నం సమయంలో రోగులకు వారితో వెంట వచ్చేవారికి ఆకలి తీర్చుతూ అన్నదాత సుఖిభవ అని అనిపించుకుంటున్నారు. జబ్బు బారిన పడిన రోగులు సుదూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వస్తున్నారు. అటు వైద్యం చేస్తూ ఇటు వారి ఆకలి తీర్చడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ.... ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే ఆకలితో అలమటించే ప్రతిఒక్కరికి అన్నదానం చేయడం అనందంగా ఉందని అన్నారు.

## జిల్లా పద్మశాలి యువజన సంఘం కో కన్వీనర్‌గా జక్కుల చంద్రశేఖర్

**రాయికల్ మార్చి 02( ప్రజామంటలు):** భూపతిపూర్ గ్రామానికి చెందిన జక్కుల చంద్రశేఖర్ సర్పంచ్ ని జగిత్యాల జిల్లా పద్మశాలి యువజన సంఘం కో కన్వీనర్



గా జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ నియామకం చేశారు. జక్కుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.... సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, యువకులతో మమేకమై, మంచి కార్యక్రమాలకు పట్టం కట్టి, యువకులను సన్మార్గంలో నడిపిస్తానని తెలిపారు. కో కన్వీనర్ గా నియమించిన జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్రం గ్యాస్ ధర పెంపుతో వంటింట్లో మంట

- అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం
- గ్యాస్ ధర పెంపుపై భగ్గుమన్న మహిళల ధర్నా
- కట్టెల పొయ్యితో నిరసన
- రోడ్డుపైనే వంటా వార్పు

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ కేంద్రాల్లో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు.... కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలకు ఒకే నెలలో నాలుగు సార్లు పెంచడానికి నిరసిస్తూ మహిళలతో కలిసి ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులతో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ పాగాల సంపత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కట్టెల పొయ్యితో నిరసన -రోడ్డుపైనే వంటా వార్పు నిర్వహించి మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తూ ధరలు పెంచుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వంటి ధరలు పెంచుతూ అనునిత్యం ప్రజలలో దోచుకుంటూ కేంద్ర ప్రభుత్వం దేశం కోసం ధర్మం కోసం అంటూ సామాన్యుని రక్తాన్ని పీచుతో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఏదో రూపంలో ఇబ్బంది కలగజేస్తూ అదేవిధంగా రైతులకు నల్ల చట్టాలను ప్రవేశపెట్టి రైతుల పండించిన వరి ధాన్యంలో కొనుగోలు చేయలేక ఎన్నో ఇబ్బందులు పెట్టి రైతులను ఆర్థికంగా చూసి పూర్వలేక కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు. ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో 10 12 సార్లు గ్యాస్ ధర పెంచారని ధ్వజమెత్తారు. గత సంవత్సరం 2022 జూలై లో గ్యాస్ ధరలు పెంచారు మరి ఆరు నెలలకి నేడు 2023 ఫిబ్రవరి నాటికి మరొక్కసారి గ్యాస్ ధరను పెంచడం జరిగింది. బిజెపి పాలకులకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలియదని కులం మతం వంటి అంశాలతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయపదం గడిపేందుకు ప్రయత్నిస్తాయని తెలిపారు. అంబానీ, అదానిలకు లక్షల కోట్లు దోచిపెడుతూ పేదలకు పెనుబారం కలగజేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి వంటి సంస్థలను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు వ్యవసాయం దగ్గర మోటర్లకు మీటర్లు బిజెపి ప్రయత్నం చేస్తుంది కల్లాలకు డబ్బులు తిరిగియాలని చెప్పి రైతులను అభివృద్ధి చెందుతున్న చూసి ఓర్వలేక రైతు అభివృద్ధి రాజ్యాధికారం అవుతాడని రైతులను ఎన్నో ఇబ్బందులను గురి చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారి నాయకత్వంలో రైతుల కోసం



అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రపంచంలోని ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ రైతు రాజు కావాలని కలగన్న నాయకులు రైతు బాంధవుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, మండల మహిళా అధ్యక్షురాలు, పట్టణ అధ్యక్షురాలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యుత్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పేరుతో బేజారైన కేసిఆర్

- పేద ప్రజల ఆపన్న హస్తం కాంగ్రెస్
- అధికారంలోకి వచ్చాక 500 లకే సిలిండర్
- ఉద్యోగాలన్నీ నింపేస్తాం
- కొత్తకొండ వీరభద్రుని దర్శించుకున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

**భీమదేవరపల్లి మార్చి 02 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కోర మీసాల వీరభద్రున్ని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి గురువారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం



ప్రభాకర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి లతో కలిసి దర్శించుకున్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న సందర్భంగా వారు కొత్తకొండకు వచ్చారు. అనంతరం వీరభద్రుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కుటుంబ సభ్యుల పదవుల కోసం, వందల ఎకరాల భూములను, వందల కోట్ల ఆస్తులను కెసిఆర్ సమకూర్చుకున్నాడని ఎద్దేవా చేశారు. ప్రభుత్వమే వ్యూహాత్మకంగా భూపాల్ పల్లిలో 144 సెక్షన్ పెట్టి కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణను అరెస్టు చేశారని విమర్శించారు. టిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసురుతూ, భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మీడియా సాక్షిగా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. భూపాలపల్లిలో గండ్ర వెంకట రమణారెడ్డి ఇసుక, మైనింగ్, అన్ని రకాల మాఫియాలతో వందల ఎకరాల భూములను ధరణి అడ్డం పెట్టుకొని ఆక్రమించారని అన్నారు. రాము అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యలు పరిష్కరించి, ఇందిరమ్మ ఇడ్లను పునరుద్ధరిస్తామని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని బలోపేతం చేస్తామని కార్పొరేట్ వైద్యాన్ని



అందిస్తామని అన్నారు. రైతులు కేసీఆర్ మాటలు నమ్మి బ్యాంకులు చెల్లించక ఆత్మహత్యలు చేసుకున్నారని, మిత్తి తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో రెండు లక్షల ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నిరుద్యోగ సమస్యను పరిష్కరించి కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ అని గతంలో ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ ఇందిరమ్మ ఇల్లు ఇలాంటి ఎన్నో పథకాలను పేద ప్రజలకు ఇచ్చి వాటిని గుర్తు చేశారు. తెలంగాణపై సోనియా గాంధీ ఇచ్చిన మాట కట్టుబడి తెలంగాణ ఇస్తే నేడు కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని ఎద్దేవా చేశారు.

# 282 కోట్లతో మోడ్రన్ దొబీ ఘాట్లకు ఉత్తర్వులు జారీ

- కె.టి.ఆర్. కు ధన్యవాదాలు

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కమిటీ సమావేశం మైలారం వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన పూసల భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ....ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 141 మున్సిపాలిటీలలో ఒక్కో దోబిఘటికు రూ:2 కోట్లు తో రూ:282 కోట్లతో ఉత్తర్వులు జారీ చేయడాన్ని తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం స్వాగతిస్తుందన్నారు. రజకవృత్తిదారుల సంఘం ఎన్నో సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహించి అన్ని జిల్లాలు మునిసిపాలిటీలు మండల కేంద్రాల్లో మెకానైజ్ లాండ్రీ (దోబీఘట్ల) నిర్మించాలని, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిందని, ప్రత్యేకంగా ఎగ్జిబిషన్స్ కూడా నిర్వహించిందని, ప్రభుత్వం ప్రకటనల వరకే పరిమితం కాకుండా త్వరతగతిగా నిధులు విడుదల చేసి, స్థలాలు కేటాయించి, అన్ని జిల్లాల్లో నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రజకులకు రక్షణ చట్టం రజక ఫెడరేషన్ నుండి రూ:2లక్షల రూపాయల రుణం అందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఏదులూరి మదర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేవని డబల్ బెడ్ రూమ్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సీనియర్ నాయకులు అక్కెనపల్లి వెంకటేశ్వర్లు ఎదునూరి గట్టేశం,




భూమ రంగయ్య, కొలిపాక నరసింహ, పైండ్ల యాకమ్మ, రాపర్తి మంజుల, లోంక ఐలయ్య, యామంకి శ్రీనివాస్, మినులాపురం ఎల్లయ్య, రెడ్డి రాజులు రమేష్, భువనగిరి యాకయ్య, సిరిపురం మల్లయ్య, జ్యోతి, యాదగిరి, పొలాస కొండల్, మునుకుంట్ల రవి, పున్న నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిరోమణి పురస్కారానికి ఎంపికైన ప్రొఫెసర్ జ్యోతి రాజా

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** ప్రముఖ మనో శాస్త్రవేత్త ప్రొఫెసర్ జ్యోతి రాజా మహిళా శిరోమణి-2023 పురస్కారానికి ఎంపికయ్యారు. సృజన ఆర్ట్ క్రియేషన్స్ హైదరాబాద్ ఆర్గనైజర్స్ జ్యోతి రాజా ని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. న్యూ బోయగూడ లో శ్రీ దీప్తి కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి వేలాది మంది విద్యార్థులకు, యువతకు అనేక వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించి, టీవీ ప్రసార మాధ్య మాల ద్వారా కౌన్సిలింగ్ ఇస్తూ వారికి సరైన దిశా నిర్దేశం చేస్తున్న జ్యోతి రాజా సేవలను గుర్తించామని తెలిపారు. ఈనెల 5న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సరస్వత పరిషత్,



బొగ్గులకుంట లో జరిగే కార్యక్రమాల్లో ప్రముఖుల చేతుల మీదుగా ఆమెకు పురస్కారం అందజేస్తారని, ఫౌండర్ సెక్రెటరీ ఎం. రాజేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్ మార్చి 02 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలో గురువారం రోజున అల్లిపూర్ గ్రామానికి చెందిన అంగరి నర్సయ్య గుండె పోటు తో



మరణించగా బిఆర్ఎస్ కార్యకర్త మహమ్మద్ రాయ బోసు దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునీ, రెపాక రమేష్ తల్లి భూలక్ష్మి గుండెపోటుతో, గొడ్డండ్ల వెంకటేష్ భార్య పద్మ అనారోగ్యంతో మరణించగా వారి వారి కుటుంబ సభ్యులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. వీర వెంట బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఎంపిటిసి ల ఫోరం దొంతి నాగారాజు, సురేందర్, వెంకటేష్ తదితర నాయకులున్నారు.

## బిం పాజిటివ్ రక్తదానం చేసిన రఘు

**రాయికల్ మార్చి 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రములోని ప్రభుత్వ



ఆసుపత్రిలో గురువారం రోజున ఎమర్జెన్సీ ఆపరేషన్ కై బి ం పాజిటివ్ అవసరం ఉండగా రాయికల్ పట్టణానికి చెందిన సామాజిక సేవకులు, ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముస్తాక్ అహ్మద్ (మున్ను) ని సంప్రదించగా అప్పటికప్పుడే ఫోన్ కాల్ ద్వారా రక్తం రక్తదానం చేసేందుకు మండలంలోని మూటపెల్లి గ్రామానికి చెందిన కంటే రఘును రక్త దానం చేయాలని కోరగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ముందుకు వచ్చిన రక్తదానం చేసిన కంటే రఘు కు ప్రశంసా పత్రంను అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, పేషంట్ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

## మాజీ స్పీకర్ శ్రీపాద రావు 86వ జయంతి

**మహాదేవపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు 86వ జయంతిని పురస్కరించుకొని శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు



అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడాల అరుణ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ యూత్ అధ్యక్షుడు కటకం అశోక్ వార్డ్ మెంబర్ మేసినేని రవిచందర్ అంబట్ పల్లి సర్పంచ్ విలాస్ రావు దాగం కృష్ణమోహన్ వామన్ రావు దాగం సంతోష్, రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జీకూరి శ్రీహరి నియామకం

**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** బి.సి. ముఖ్యనాయకుల సమావేశంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుడైన జీకూరి శ్రీహరి ముదిరాజ్ కుల సంఘంలో క్రియాశీలకంగా



వ్యవహరించినందుకు, ముదిరాజ్ కుల సంఘాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించినందుకు, కుల అభివృద్ధికి పాటుపడినందుకు, వివిధ బి.సి. సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందుకు, వివిధ బి.సి. ఉద్యమాలలో పాల్గొన్నందుకు గాను, బి.సి. లను చైతన్యపరచినందుకు గాను బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియమించడం జరిగినది. వీరి నియామకం మార్చ్ 2 నుండి అమలులోకి వచ్చునని తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 58 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను, 10 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిది ద్వారా మంజూరైన




చెక్కులను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఎల్ ఆర్ గార్డెన్స్ లో లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జెడ్పీ చైర్మన్ దావ వసంత. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మహేష్, సర్పంచులు దామోదర్, బోనగిరి నారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు జావేద్, కౌన్సిలర్ చాంద్ పాషా నాయకులు నాడెం శంకర్, మల్లారెడ్డి, ఆరె తిరుపతి, శేఖర్, నరేష్, సత్తిరెడ్డి, లక్ష్మణ్, విజయ్, సత్యనారాయణ, జైరాం సురేష్, రామ్ శంకర్, ఉప సర్పంచ్ మహేష్, గంగన్న, హరీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

**కలెక్టరేట్ ముందు రెండో రోజు కొనసాగుతున్న అంగన్ వాడీల సమ్మె**

**జనగామ మార్చి 02 (ప్రజామంటలు):** సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్ వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్



ఇవ్వాలనీ, తదితర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జనగామ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండో రోజు సమ్మె చేస్తున్న అంగన్ వాడి టీచర్లు, ఆయాలు చేస్తున్న సమ్మెకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టీచర్లతో సమానంగా అంగన్వాడీ ఉద్యోగులకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మచ్చ శారద, సీఐటీయూ టౌన్ కమిటీ సభ్యులు కచ్చ గళ్ళ వెంకటేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా మండల నాయకులు రాజకల సౌందర్య, రాజేశ్వరి, కల్పన, యాదమ్మ, రజిత, సుజాత, విజయ, రాణి, నిర్మల, కవిత, అనిత, రజిని తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**మహాదేవపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జి కేదారి గీత ఆధ్వర్యంలో జాతీయ రహదారి పైన రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా



పార్టీ శ్రేణులు బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలకు నిత్యవసర వస్తువు అయిన గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చల్ల ఓదెలు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్ కలికోట దేవేందర్, మెరుగు లక్ష్మణ్ టౌన్ ప్రెసిడెంట్ కూర తోట రాకేష్, జాడి గట్టయ్య, ఆన్కారి ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఒక తుపాకీ రాముడు

- **టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే వొడితల స్పందన**

**హుస్నాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు మొదలుపెట్టినప్పుడు 1.5 టీఎంసీలు మాత్రమేనని కానీ దానిని ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు 1.2టిఎంసీ నీళ్లు సరిపోవని 8.2టిఎంసీ లతో 1లక్ష 7వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం రెండు లక్షల పదివేలు మాత్రమే పరిహారం ఇచ్చారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు లక్షల 90 వేల రూపాయలు ఎకరానికి పరిహారం ఇవ్వడం జరిగింది. గరిష్టంగా 17 లక్షల రూపాయల వరకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. మొత్తం 4వేల ఎకరాల భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. అను 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లించడం జరిగింది.

**బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు**

రేవంత్ రెడ్డి ఆనాడు ఆంధ్రా పెట్టుబడిదారుల అరాచకాలకు, రాజకీయ అన్యాయాలకు కొమ్ముకాసిన నువ్వు బి ఆర్ ఎస్ పార్టీ




సాధించిన ప్రగతి గురించి అభివృద్ధి గురించి అవహేళనగా మాట్లాడటం అత్యంత సిగ్గుచేటు హుస్నాబాద్ ఎంఎల్ ఏ వొడితల సతీష్ కుమార్ విమర్శించారు.

## టిటిడి బోర్డు నుంచి నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు

**ఇబ్రహీంపట్నం మార్చ్ 02 (ప్రజామంటలు):** మండలంలోని వివిధ గ్రామాలకు టీటీడీ బోర్డు నుంచి నిధుల నుండి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు టిటిడి బోర్డు సభ్యులు మంజూరి చేయించినారు. 1. శివాలయ దేవాలయము కోమటి కొండాపూర్ 20 లక్షల రూపాయలు, 2. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయము కోమటి కొండాపూర్ 10 లక్షలు. 3. రేణుక ఎల్లమ్మ దేవాలయం పది లక్షలు, 4. శ్రీ వినాయక సాహిత రాజరాజేశ్వరి దేవాలయం ఇబ్రహీంపట్నం 10 లక్షలు, 5. శ్రీ రాజరాజేశ్వర దేవాలయం డబ్బా 10 లక్షలు, 6. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్షకొండ 10 లక్షలు, 7. శ్రీ గంగా మాత దేవాలయము ఇబ్రహీంపట్నం 10 లక్షలు, 8. శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి దేవాలయము ఏర్గండి పది లక్షలు, 9. పెద్దమ్మ దేవాలయం పగిరి కొండాపూర్ 10 లక్షలు, 10. శ్రీ కోదండ రామాలయం దేవాలయము డబ్బా 10 లక్షలు, 11. పెద్దమ్మ దేవాలయం డబ్బా 10 లక్షలు, 12. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం గోదురు 10 లక్షలు, 13. జగ్గవ్వ పోచమ్మ దేవాలయము అమ్మకుపేట 10 లక్షలు, 14 శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయము 10 లక్షలు అమ్మక్క పేట, 15. వెంకటేశ్వర స్వామి దేవాలయము, యామాపూర్ 10 లక్షలు. 15 గ్రామాలకు గాను ఒక కోటి 60 లక్షల రూపాయలు ఎమ్మెల్యే మంజూరి చేయించినందున ఎంపీపీ జాజాల భీమేశ్వరి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మొగిలిపేటలో అభివృద్ధి కమిటీ పేరిట అక్రమ టెండర్లు

**మల్లాపూర్ మర్చి 02 (ప్రజామంటలు):** గ్రామాలలో విలేజ్ డెవలప్ మెంట్ కమిటి (విడిసి) అని పేరు పెట్టుకొని కొంతమంది వ్యక్తులు ప్రజాస్వామాన్ని అపహాస్యం చేస్తూ రెండవ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాయి. కొన్ని సంధర్భాలలో వ్యక్తులను సామాజిక బహిష్కరణకు గురిచేస్తున్నాయి.పలుమార్లు న్యాయస్థానాలు ఈ ఆగడాలను అరికట్టమని పోలీసులను ఆదేశించినా వారి మాటలను కూడ లెక్కచేయకుండా సమాంతర పాలనను నడిపిస్తూ ప్రభుత్వానికే సవాలుగా నిలుస్తున్నాయి. తాజాగ మొగిలిపేట గ్రామంలో విడిసి వారు ఒక వైపు ప్రభుత్వ అనుమతితో ఉన్న మద్యం దుకాణం ఉండగా లక్షాయాభైవేలకు బెల్ట్ షాపు కు టెండర్ నిర్వహించారు.కూల్ డ్రింక్ షాపులకు కూడ టెండర్లు నిర్వహించగా ఇట్టి బహిరంగ వేలంను వ్యతిరేకించిన కొంతమందిని విడిసి వారు కుల బహిష్కరణ చేస్తామని హుకుం జారీచేయడం గమనార్హం. ఇసుక అక్రమ రవాణ చేసేవారిని కూడా బెదిరించి డబ్బులు వసూలు చేసినట్టుగా సమాచారం. గ్రామంలో ఉన్న గోదావరి నది కి మొక్కులు చెల్లించెందుకు వచ్చిన భక్తులకు కూడా ఈ టెండరు బెడద తప్పడం లేదు.ఒక్కో మొక్కుకు 1500 నుండి 2000 రూపాయల వరకు చెల్లించాల్సివస్తోంది. ఈ తంతుకు కూడా 270000 వరకు విడిసి టెండరు నిర్వహించి భక్తులను నిలువుదోపిడి చేస్తున్నారు. ఇంత వ్యవహారం నడిపిస్తున్నా పోలీసులు కానీ ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరా తీయగా వారందరికి కూడా ముడుపులు చెల్లిస్తున్నామని విడిసి వారు బహిరంగంగా చెప్పడం విశేషం. వారి మాటను ఉల్లంఘించారనే నెపంతో యాదవులను తమ భూముల్లో గొర్లను మేపవద్దని మా మాటను దిక్కరించినట్టయితే జరిమాన విధిస్తామని ప్రజా మైకులో బహిరంగంగా చెప్పడం విశేషం. క్రీడా ప్రాంగణం స్థల పరిశీలన కోసం తహసీల్దార్ గ్రామానికి వస్తే వారిని సైతం భూమి ఇవ్వం మీరు ఏమైనా చేసుకోండని బదులివ్వడం విడిసి బరి తెగింపుకు నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ టెండర్లను అరికట్టి ప్రజలను అక్రమ దోపిడి నుండి రక్షించాలని ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు.

# బ్యాంకు తీరుపై ఫోరం ఆగ్రహం!

- **వడ్డీతో సహా ఖాతాదానికి చెల్లించాలని ఆదేశం!**

జగిత్యాల మార్చ్ 2 (ప్రజా మంటలు) : పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహణ తీరుపట్ల జిల్లా వినియోగదారుల ఫోరం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖాతాదారుడికి 9శాతం వడ్డీతో చెల్లిస్తూ, నష్టపరిహారం కింద రూ.5000/- చెల్లించాలని ఆదేశించింది.జగిత్యాల పట్టణానికి చెందిన సిద్ధం రాజశేఖర్ 2014 సంవత్సరంలో సాయి దుర్గ వైన్స్ పేరిట యూనియన్ బ్యాంకులో ఖాతా తెరిచాడు. బ్యాంక్ లావాదేవీలు నిర్వహించడానికి తిరుపతి గౌడ్ అనే వ్యక్తికి లేఖ ద్వారా అనుమతి ఇచ్చాడు. వ్యాపారం ముగియగానే తిరుపతి గౌడ్, బ్యాంకు లావాదేవీలు నిర్వహించడానికి అనుమతి ఇవ్వకూడదు అంటూ రాజశేఖర్ బ్యాంక్ అధికారులకు లేఖ ఇచ్చాడు, బ్యాంక్ అధికారులు కోరిన విధంగా అఫిడవేట్ కూడా వారికి ఇచ్చాడు. ఖాతాదారుడు సిద్ధం రాజశేఖర్ కు సంబంధించిన ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ ఇన్సెంటివ్ డబ్బులు రూ.2,30,610/- ఖాతాలో జమ కాగా. ఆ మొత్తం నగదును, తిరుపతి గౌడ్ బ్యాంకు నుండి డ్రా చేసుకున్నాడు. ఈ విషయంలో రాజశేఖర్, బ్యాంక్ అధికారులను నిబంధనలకు విరుద్ధంగా ఖాతా నుండి డబ్బులు ఎలా డ్రా చేసుకున్నాడని ప్రశ్నించగా, మాకు సంబంధం లేదు మీరు మీరు తెలుసుకోవాలి అంటూ బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. దీంతో ఖాతాదారుడు రాజశేఖర్. ప్రముఖ న్యాయవాది మెట్ట మహేందర్ ద్వారా జిల్లా వినియోగదారుల ఫోరంలో న్యాయం కోసం ఫిర్యాదు చేశారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి స్వరూప రాణి, సభ్యులు శ్రీలత, నరసింహారావు లు. రూ.2,28 లక్షలను




9శాతం వడ్డీతో సహా బ్యాంకు వారు చెల్లించాలని, ఖాతాదారుడికి ఖర్చుల నిమిత్తం మరో రూ. 5000/- చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# పరామర్శ

**గొల్లపల్లి మార్చ్ 02 (ప్రజామంటలు):** శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన కసారపు మల్లేష్ గౌడ్ అనారోగ్యంతో చనిపోగా గురువారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు (మాజీ జెడ్పిచైర్మెన్) అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మల్లేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా 25 కేజిల బియ్యాన్ని మల్లేష్ గౌడ్ కుటుంబానికి అందించారు. పార్టీ పరంగా మల్లేష్ గౌడ్ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లంబ లక్ష్మణ్ దనవ్వ, తాంద్ర సురేందర్, నేరెళ్ల రాజిరెడ్డి, భీమా సంతోష్, గడ్డం గంగన్న, పురపాటి రాజిరెడ్డి వార్డు సభ్యులు, గడ్డం రాజారాం రెడ్డి గడ్డం సురేష్, రాచకొండ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి సంబరాలు....

**జగిత్యాల మార్చ్ 2 (ప్రజా మంటలు)** బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ మూడు రాష్ట్రాలలో ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో బిజెపి శ్రేణులు వీరభత్తిని అనిల్ చిలకమర్రి మదన్మోహన్ ఆముద రాజు ఆధ్వర్యంలో స్థానిక తసీల్ చౌరస్తాలో



టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలు మొత్తం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న రోజుల్లో కూడా తెలంగాణ రాష్ట్రం లోకుడా ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి, పథకాలను ప్రజలు కూడా మెచ్చి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ దిశగా అడుగులు వేస్తూనంకు మూడు రాష్ట్రాల ప్రజలు లకు జగిత్యాల బిజెపి తరఫున కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూమి రమణ, పవన్ సింగ్, బాసెట్టి ప్రభాకర్, చింత అనిల్, వెంకటేష్ కోంద్ర రవితేజ, పులి శ్రీధర్, ఉమేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలనీ ఎబివిపి ధర్నా

**ధర్మపురి మార్చ్ 02 (ప్రజామంటలు):** విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలనీ ఎబివిపి ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ,



ధర్నా చేసి వినతి పత్రం ఇచ్చారు. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాపాక సాయికుమార్ పెండింగ్ లో ఉన్న 5300కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా అనేక మంది పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ యోగేష్, చందు, శిరీష, పూజ, వేద తదితరులు పాల్గొన్నారు.

## గంపా నాగేశ్వర్ రావు సారధ్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం

**హన్మకొండ మార్చి 02 ( ప్రజామంటలు) :** హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో వంశీరెడ్డి ఫౌండేషన్ సహకారంతో జరుగు రెండు రోజుల "వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమ-ఇంపాక్ట్" గోడ పత్రిక ను కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ఆవిష్కరించారు,



ఈ రెండు రోజల ఉచిత శిక్షణ కార్యక్రమం ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 9.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు జే డి లక్ష్మి నారాయణ, యండమూరి వీరేంద్రనాథ్, ప్రదీప్, ఆకెళ్ళ రాఘవేంద్ర, బాల లత, నైన జైశ్వాల్ తదితరులు పాల్గొని శిక్షణ ఇస్తారని తెలిపారు. మొత్తం ఈ కార్యక్రమాన్ని మాస్టర్ మోటివేటర్ గంపా నాగేశ్వర్ రావు సారధ్యంలో నిర్వహిస్తునట్టు, తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ లో రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాస రావు, ప్రజా సంబధాల అధికారి డా. పృథ్వీరాజ్, డా. రాజ్ మహమ్మద్, గిరిధర్, లోహిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హియరింగ్ డే నేడు

**చిన్నారులకు డిజిటల్ హియరింగ్ ఏయిడ్స్ పంపిణీ**

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** ఈనెల 3 శుక్రవారం వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్ని భవనంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మీనాక్షి వెంకటరామన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జీవీ. సేతురామన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా పుట్టుకతో వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు డిజిటల్ హియరింగ్ ఏయిడ్ మిషన్లను గౌర మెటల్స్ అండ్ పాలిమర్స్ కంపెనీ తరఫున కానుకగా అందచేస్తామన్నారు. కార్యక్రమంలో అతిధులుగా గాంధీ ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. శోభన్ బాబు, గౌర గ్రూప్ చైర్మన్ శ్రీనివాస్ గౌర, బెంగళూర్ మదర్స్ ట్రైనింగ్ సెంటర్ వ్యవస్థాపకులు రత్న బి. శెట్టి పాల్గొంటారని సేతురామన్ వివరించారు.



# నాటునాటు పాటకు మరోమారు పట్టం

**ఆస్కార్ వేదికపై పాడనున్న రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవలు**

నాటు నాటు ప్రభంజనం ఆస్కార్ స్టేజ్‌పైకి ఎక్కబోతోంది. ఈ నెల 12న ది అకాడెమీ 95వ ఆస్కార్ అవార్డులను ప్రదానం చేయనుంది. ఆస్కార్ వేదిక పై మన పాటను రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవలు. లైవ్‌లో



పాడనున్నారు. నిజంగా ఇది మామూలు విషయం కాదు. తెలుగు జెండాను అమెరికాలో రెపరెపలాడించ బోతన్నారు మన కుర్రాళ్లు. ట్రిపులార్ రికార్డులు, రివార్డులు, అవార్డులకు మించిన విషయమిది. ఇలా నాటు నాటు ప్రభంజనం ఆస్కార్ స్టేజ్‌పైకి ఎక్కబోతోంది. ఈ నెల 12న ది అకాడెమీ 95వ ఆస్కార్ అవార్డులను ప్రదానం చేయనుంది. అదే రోజు అదే స్టేజ్‌పై మన నాటు నాటు పాటని పాడబోతున్నారు సింగర్లు రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవ. ఆస్కార్ స్టేజ్‌పై అగ్గిరాజేయబోతున్నారు.

హాలీవుడ్‌ని షేక్ చేసే పెర్ఫామెన్స్ ఇవ్వనున్నారు ఈ ఇద్దరు సింగర్స్. ఒరిజినల్‌గా ఈ పాటను సినిమాలో వీరిద్దరే పాడారు. ఆస్కార్స్ అంటే.. వరల్డ్ వైడ్‌గా ఎంత పాపులరో అందరికీ తెలుసు. వరల్డ్ వైడ్ సినిమా ఇండస్ట్రీలో దీన్ని మించిన అవార్డుల కార్యక్రమం మరోటి లేదు. చాలా మంది ఆస్కార్స్ వరకు వెళ్తేనే చాలని కలలు కంటుంటారు. ప్రతీ ఏటా మన దేశం నుంచి ఒకరికి పిలుపు వస్తుంటుంది ఆ అతిథి వెళ్లి రెడ్ కార్పెట్‌పై ఫొటో షూట్ చేసుకుని సోషల్ మీడియాలో పెడుతుంటారు. కాని ఇది అలాంటి సాదా సీదా విషయమే కాదు. ఆస్కార్ స్టేజ్‌పై పాడడం.. అది కూడా మన తెలుగు పాట అంటే ఎంతటి గర్వకారణమది. కేవలం సెల్ఫీ కోసం వెళ్లే నటులున్నారు. కాని మన పాటకు పట్టం కదుతోంది ఆస్కార్ స్టేజ్. మన ట్రిపులార్ టీమ్ కోసం రెడ్ కార్పెట్ పరుస్తోంది అమెరికన్ అకాడమీ.

ట్రిపులార్‌లో ఏంటి గొప్ప అంటున్న ప్రతీ ఒక్కరికీ.. ఇది కేవలం ఆన్సర్ మాత్రమే కాదు. చెంపపెట్టే అని చెప్పాలి.

# అనిల్ రావిపూడితో బాలయ్య సినిమా

వీరసింహారెడ్డి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకున్న బాలకృష్ణ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. వరుస హిట్స్ తో జోరు మీద ఉన్న అనిల్ రావిపూడి బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ తో దూసుకుపోతున్న బాలయ్య కాంబినేషన్ లో సినిమా అంటే నందమూరి అభిమానులు ఏ రేంజ్ లో ఊహించుకుంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే అనిల్ రావిపూడి ఇప్పటి వరకు చేసిన సినిమాలు అన్ని కూడా కమర్షియల్ కామెడీ యాక్షన్ చిత్రాలుగానే తెరకెక్కాయి.



ఈ నేపథ్యంలో బాలకృష్ణ నుంచి ఫ్యాన్స్ కోరుకునే క్యారెక్టరైజేషన్ ని ఎలా ఎస్టాబ్లిష్ చేస్తాడు అనే ప్రశ్నలు నందమూరి అభిమానులలో ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా గురించి అప్డేట్ తెరపైకి వచ్చింది. నిజానికి వీరసింహారెడ్డి సక్సెస్ మీట్ లోనే అనిల్ రావిపూడి తన సినిమా కథ బ్యాక్ డ్రాప్ ఏంటి అనేది చెప్పేశాడు. తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో ఈ సారి బాలయ్య భీభత్సం చూస్తారని చెప్పాడు. తాజాగా దీనిపై మరోసారి స్పష్టత వచ్చింది. బాలయ్య క్యారెక్టర్ తెలంగాణ స్లాంగ్ లోనే ఉంటుందని సమాచారం. బాలయ్యనుంచి ఫ్యాన్స్ కోరుకునే పవర్ ఫుల్ డైలాగ్స్ కూడా ఉంటాయని తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో 60 ఏళ్ళ వ్యక్తిగా బాలకృష్ణ కనిపిస్తాడని సమాచారం. దాంతో పాటు సినిమా కథాంశం బట్టి మూడు వేరియేషన్స్ లో బాలకృష్ణ క్యారెక్టర్ ఉంటుందని టాక్. యువకుడిగా ఒక పాత్ర ఉండగా తరువాత మధ్య వయస్కుడి పాత్ర కనిపిస్తుందని దానికి కొనసాగింపుగా 60 ఏళ్ళ వ్యక్తి పాత్ర ఉంటుందని సమాచారం. ఓ విధంగా చెప్పాలంటే కథ మొత్తం ఒక పవర్ ఫుల్ లీడర్ లైఫ్ జర్నీగా ఉండబోతుందని తెలుస్తుంది. ఇందులో యంగ్ బ్యూటీ శ్రీలీల బాలకృష్ణ కూతురి పాత్రలో కనిపిస్తుందని తెలుస్తుంది. ఆమె పాత్ర కూడా సినిమాలో చాలా కీలకంగా ఉండబోతుందని సమాచారం.

అనిల్ రావిపూడి తన స్టైల్ ఆఫ్ కామెడీ మిస్ కాకుండానే బాలకృష్ణని యాక్షన్ సీక్వెన్స్‌తో పవర్‌ఫుల్‌గా సినిమాలో ఎలివేట్ చేయబోతున్నట్లు తెలుస్తుంది.

# అనుష్క, నవీన్ పోలిశెట్టిల చిత్రం

**టైటిల్ కోసం చిత్రబృందం అన్వేషణ**

అనుష్క, నవీన్ పోలిశెట్టి ప్రధాన పాత్రలలో తెరకెక్కుతున్న ఒక సినిమాకి ఇంకా టైటిల్ ఫిక్స్ చేయలేదు. రారా కృష్ణయ్య సినిమా దర్శకుడు మహేష్ బాబు ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తుండగా యూవి క్రియేషన్ సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాని నిర్మిస్తోంది. చాలా సైలెంట్ గా షూటింగ్ పూర్తి చేస్తున్న ఈ సినిమాకి సంబంధించి టైటిల్ అనౌన్స్మెంట్ చేయడానికి రంగం సిద్ధమైంది. తాజాగా హీరో నవీన్ పోలిశెట్టి తనదైన శైలిలో ఫన్నీగా ఇన్స్టాగ్రామ్ రియల్ ద్వారా ఈ టైటిల్ అనౌన్స్మెంట్ కి సంబంధించిన అప్డేట్ ఇచ్చేశారు. ఈ క్రమంలో నవీన్ అనుష్కతో సరదాగా కామెంట్లు చేస్తున్నట్లు కనిపిస్తుంది. కానీ చివరికి ఆయన మాట్లాడుతున్నది అనుష్క పోస్టర్ తోనని క్లారిటీ ఇస్తుంది. ఇక ఈ సినిమాకి అనేక టైటిల్స్ ప్రచారంలో ఉన్నాయి. కానీ అన్నిట్లో ప్రధానంగా అనుష్క శెట్టి నవీన్ పోలిశెట్టి పేర్లు కలిసి వచ్చే విధంగా మిస్సెట్టి మిస్టర్ పోలిశెట్టి అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.



రొమాంటిక్ కామెడీ ఎంట్టంల్గనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో అనుష్క తన కెరియర్ లోనే మొట్టమొదటిసారిగా ఒక షెఫ్ పాత్రలో కనిపించబోతోంది. అన్విత రవళి శెట్టి అనే పాత్రలోనే కనిపించబోతున్నట్లుగా ఇప్పటికే ఆమె పుట్టిన రోజు సందర్భంగా ఒక ఫస్ట్ లుక్ రిలీజ్ చేసి క్లారిటీ ఇచ్చారు. ఇక ఎలాంటి టైటిల్ తో ప్రేక్షకులు ముందుకు రాబోతున్నారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. చివరిగా అనుష్క నిశ్శబ్దం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద దారుణమైన డిజాస్టర్ గా నిలిచింది. ఇక ఈ సినిమా మీద స్వీట్ అభిమానులు అందరూ కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా అప్డేట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తున్న తరుణంలో ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించిన అప్డేట్ ఇవ్వబోతున్నంతో అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

# మామా మశ్చీంద్రాగా వస్తున్న సుధీర్‌బాబు

ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యమిచ్చే నటులలో సుధీర్‌బాబు ఒకడు. అల్ట్రాస్టైలిష్‌గా కనిపించే సుధీర్‌బాబు తన తదుపరి సినిమా కోసం లడ్డుబాబులా మేకోవర్ అయ్యాడు. ప్రస్తుతం సుధీర్‌బాబు హర్షవర్ధన్ దర్శకత్వంలో 'మామా మశ్చీంద్రా' సినిమా చేస్తున్నాడు. టైటిల్ పోస్టర్ నుంచే ఈ సినిమాపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఇక ఇటీవలే సినిమా నుండి లీకైన వీడియో నెట్టింట సంచలనమే



రేపింది. ఒక్కసారిగా సుధీర్‌బాబు లావుగా కనిపించేసరికి అందరూ ఆశ్చర్యపోయారు. కాగా తాజాగా చిత్రయూనిట్ అఫియల్‌గా సుధీర్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ సినిమాలో సుధీర్ మూడు గెటప్స్‌లో కనిపించనున్నట్లు చిత్రబృందం ఇటీవలే వెల్లడించింది. కాగా అందులో మొదటి గెటప్‌కు సంబంధించిన పోస్టర్ రిలీజైంది. దుర్గ పాత్రలో బొద్దుగా ఉన్న సుధీర్‌బాబు లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. పోస్టర్‌తోనే సినిమాపై ఎక్కడలేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. 'అమృతం' సీరియల్‌తో మంచి పాపులారిటీ తెచ్చుకున్న హర్షవర్ధన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వరా సినిమాస్ ఎల్‌ఎల్‌పీ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# విరూపాక్షకు పవన్ కళ్యాణ్ అభినందనలు


పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ హీరోలుగా సముద్రఖని దర్శకత్వంలో వినోదయసిత్తం సినిమా రూపొందుతోంది. జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్స్ మీడియా సంస్థ నిర్మిస్తోంది. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ జెట్ స్పీడుతో జరుగుతోంది. ఇందులో నటిస్తున్న ఇతర నటీనటుల వివరాలను మంగళవారం ప్రకటించారు. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్‌తో పాటు బ్రహ్మానందం, రోహిణి, తనికెళ్ల భరణి, సుబ్బరాజు, రాజా చెంబోలు ముఖ్యపాత్రలు పోషిస్తున్నట్టు ప్రకటన చేశారు. తమిళంలో సముద్రఖని తీసిన 'వినోదయ సిత్తం'కు ఇది తెలుగు రీమేక్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ మూవీ సెట్‌లో సాయి తేజ్ నటించిన ఈ మరో చిత్రం 'విరూపాక్ష' టీజర్‌ను చూసిన పవన్ కళ్యాణ్.. టీజర్ చాలా ఇంటరెస్టింగ్‌గా, ఎంగేజింగ్‌గా ఉందని టీమ్ అందరికీ బెస్ట్ విషెస్ చెప్పారు.



ఇందుకు సంబంధించిన ఫొటోస్‌ను షేర్ చేస్తూ 'ఇంతకు మించి ఏమీ అడగలేను. 'విరూపాక్ష' చిత్రం నాకెంతో కీలకం. నా గురూజీ పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులు పొందడం, ఆయన నుండి గొప్ప మాటలు వినడమే ఓ సెలెబ్రేషన్. థ్యాంక్యూ కళ్యాణ్ మామా.. మీ ప్రేమ, ప్రశంసలు నాతో ఎప్పటికీ ఉంటాయి' అని ట్వీట్ చేశాడు తేజ్. ఏప్రిల్ 21న సినిమా విడుదల కానుంది.

# విలన్‌గా దూసుకుపోతున్న సునీల్

కమెడియన్‌గా కెరియర్ స్టార్ట్ చేసి తరువాత హీరోగా టర్న్ తీసుకొని ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా విలన్ గా దూసుకుపోతున్న నటుడు సునీల్. కమెడియన్ గానే 300కి పైగా చిత్రాలలో సునీల్ నటించి సక్సెస్ ఫుల్ కెరియర్ ని కొనసాగించాడు. ఇక అందాల రాముడు సినిమాతో హీరోగా మారిపోయాడు. ఇక రాజమౌళి మర్యాద రామన్న సినిమాతో సునీల్ ని స్లిమ్ గా మార్చేసి మరోసారి హీరోగా ఎస్టాబ్లిష్ చేసి హిట్ కొట్టాడు. ఈ మూవీ తర్వాత పూలరంగడు సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకున్నాడు. తరువాత సునీల్ వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా వరుస సినిమాలు చేస్తూ వచ్చాడు. అయితే హీరోగా తనని తాను పెర్ఫెక్ట్ గా ఎలివేట్ చేసుకునే కథలు తరువాత ఆశించిన స్థాయిలో పడలేదని చెప్పాలి. చాలా సినిమాలు ఎవరేజ్ టాక్ తెచ్చుకోగా కొన్ని డిజాస్టర్ అయ్యాయి. దీంతో మళ్ళీ తనని తను మార్చు కొని క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సునీల్ ఎస్టాబ్లిష్ అయ్యే ప్రయత్నం చేశారు. ఇక తన స్నేహితుడు త్రివిక్రమ్ సునీల్‌ని క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మళ్ళీ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాడు. తరువాత డిస్కో రాజా సినిమాలో విలన్ గా మొదటిసారి సునీల్ తెరపై కనిపించి అలరించాడు. ఇక కలర్ ఫోటో సినిమాలో కూడా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించాడు. ఇక పుష్ప సినిమాలో అయితే సుకుమార్ సునీల్ ని మెయిన్ విలన్ గా ఎస్టాబ్లిష్ చేసి స్టార్ ఇమేజ్ తీసుకొచ్చాడు. ఈ సినిమా దెబ్బతో విలన్ గా సునీల్ కెరియర్ పూర్తిగా టర్న్ అయిపోయిందని చెప్పాలి. సౌత్ లో పవర్ ఫుల్ విలన్ లేని లోటుని సునీల్ ఇప్పుడు తీరుస్తున్నాడు.



# తెలుగులో భారీగా కలెక్షన్లు రాబట్టని ధనుష్

సార్ కంటెంట్ కొత్తగా ఉంటే చాలు తెలుగు ప్రేక్షకులు భాషతో సంబంధంలేకుండా పరభాష సినిమాలను కూడా బ్లాక్‌బస్టర్‌లు చేసేస్తుంటారు. ఇటీవలే విడుదలైన సార్ మూవీ కూడా ఈ కోవలోకే చెందిందే. ధనుష్‌కు తెలుగులో పర్వాలేదనిపించే మార్కెటే ఉంది. కానీ మరీ ఆయన సినిమాలు భీభత్సమైన కలెక్షన్‌లు సాధించిన దాఖలాలు లేవు. గతేడాది రిలీజైన తిరు తమిళంలో రూ.70 కోట్ల గ్రాస్ రాగా.. తెలుగులో రూ.4 కోట్ల గ్రాస్ మాత్రమే కలెక్ట్ చేసింది. అయితే సార్ మూవీ మాత్రం ఇప్పటికే రూ.30 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసి ధనుష్‌కు తెలుగులో ఊహించని మార్కెట్ ఏర్పడింది. ఇందులో మరో విశేషం ఏంటంటే సార్ మూవీ తమిళ కలెక్షన్‌లతో పోలిస్తే తెలుగు కలెక్షన్‌లే అధికంగా ఉన్నాయి. రిలీజ్‌కు ముందు జరిపిన ప్రమోషన్‌లతో తెలుగులో ఈ సినిమాపై ఎక్కడలేని బజ్ క్రియేట్ అయింది. పైగా తెలుగు నిర్మాణ సంస్థ కావడం, తెలుగు దర్శకుడు కావడంతో సార్ సినిమాకు అదిరిపోయే ఓపెనింగ్స్ వచ్చాయి. తొలిరోజు మిక్స్డ్ టాక్ తెచ్చుకున్నా.. టాక్‌తో సంబంధంలేకుండా భారీ కలెక్షన్‌లు రాబడుతూ వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా డిజిటల్ రిలీజ్ కోసం ఓటీటీ ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. కాగా ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సంస్థ దక్కించుకుంది. కాగా మార్చి 22 నుంచి ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ స్ట్రీమింగ్ చేయాలని నెట్‌ఫ్లిక్స్ సంస్థతో సార్ మూవీ మేకర్స్ డీల్ కుదిరించుకున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన కూడా వచ్చే చాన్స్ ఉంది. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాను సితార సంస్థ నిర్మించింది. ధనుష్‌కు జోడీగా సంయుక్త మీనన్ నటించింది.



# ఆ రికార్డు బద్దలు కొట్టలేక పోయిన పఠాన్

జీరో లాంటి భారీ డిజాస్టర్ తర్వాత షారుఖ్ ఖాన్ నటించిన చిత్రం పఠాన్ హిందీలో తెరకెక్కిన ఈ యాక్షన్ త్రిల్లర్ ఫిలిం ని సిద్ధార్థ ఆనంద్ డైరెక్ట్ చేయగా యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించారు. ఆ సంస్థ నుంచి వచ్చిన నాలుగవ సినిమాగా ఇది ప్రేక్షకులను ఆకట్టుకుంది. షారుక్ ఖాన్ దీపికా పదుకొనే ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ సినిమాల్లో జాన్ అబ్రహం డింపుల్ కపాడియా అశుతోష్ రాణా వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటించారు.

ఈ సినిమా జనవరి 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. హిందీలో తెరకెక్కిన ఈ సినిమాను తెలుగు తమిళ కన్నడ మలయాళ భాషల్లో సైతం డబ్బింగ్ చేసి రిలీజ్ చేశారు. ఈ సినిమా అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. 240 కోట్ల రూపాయల బడ్జెట్ తో తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే 1000 కోట్ల మార్క్ దాటేయగా మరింత ముందుకు దూసుకుపోతోంది. అయితే ఈ నేపథ్యంలో ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. అదేమిటంటే ఈ సినిమాగా హిందీ బెల్టులో 33 రోజులపాటు కోటి రూపాయలకు తగ్గకుండా కలెక్షన్లు రాబట్టింది. అదే 34వ రోజు నుంచి కలెక్షన్స్ లో కాస్త డ్రాప్ కనిపించడం తో ఈ సినిమా కలెక్షన్స్ లో కూడా డ్రాప్ కనిపిస్తోంది. నిజానికి హిందీ సినీ పరిశ్రమలో కంటిన్యూగా ఎక్కువ రోజులు పాటు కోటి రూపాయలు కంటే ఎక్కువ నెట్ వసూలు చేసిన సినిమాల విషయానికి వస్తే.. ఉరి ది సర్జికల్ స్ట్రైక్ సినిమా 41 రోజులపాటు కోటి రూపాయలు కంటే ఎక్కువ కలెక్షన్స్ సాధించింది.

ఆ తర్వాత స్థానంలో బాహుబలి 35 రోజులు పాటు సాధిస్తే ఆ తర్వాత కేజీఎఫ్ 2 34 రోజులు పాటు కలెక్షన్స్ రాబట్టింది. పఠాన్ మాత్రం 33 రోజుల పాటు మాత్రమే ఈ కోటి రూపాయల కంటే ఎక్కువ నెట్ కలెక్షన్స్ వసూలు చేయగలిగింది. తర్వాత స్థానంలో దంగల్ నిలిచింది. దంగల్ సినిమా 31 రోజులపాటు మాత్రమే ఆ కలెక్షన్స్ రాబట్టింది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com